ఈనాడు
ప్రకాశం
సోమవారం 14 ఆగస్టు 2017 16 పేజీలు



డబ్బు ఉంటేనే హోదా రాదని, సమాజ సేవతోనే గుర్తింపు లభిస్తుందని శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. ఆదివారం ఒంగోలులో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ 38వ గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన- వివిధ అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. మంత్రులు కామినేని, శిద్దా, ఇతర ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యమిది.

– వివరాలు 7లో...

# నీతి తప్పింది... నీరు నిలవనంది...!

- కొత్త చెక్‌డ్యాముల్లో బయటపడుతున్న లోపాలు
- చాలా చోట్ల వృథాగా పోతున్న వర్షపు నీరు
- రూ. 50 కోట్ల పనుల ఫలితాలపై నీలినీడలు



మార్కాపురం మండలం రాజుపాలెం గ్రామంలో 19.80 లక్షల వ్యయంతో రెండు చెక్‌డ్యాములు నిర్మించారు. వాటిలో ఒకటి గట్టుకింది మట్టి కొట్టుకుపోయి నీరు చేరలేదు. చెక్‌డ్యాంలోకి నీరు చేరేసరికి ఈ లోపం బయటపడడంతో వర్షపునీరు మొత్తం వృథాగా పోయింది. మరో చెక్‌డ్యాం (పక్కనున్న చిత్రం) కట్టలు తెగిపోయి నీరు మొత్తం వృథాగా పోయాయి. ఇలా గ్రామంలో వర్షపునీరంతా వృథాగా మారింది. కరవు కాలంలో గ్రామంలో కురిసిన 29 మి.మీల వాననీరు వృథాగా పోయింది.



కంభం మండలం తురిమెళ్ల గ్రామంలో ఈ ఏడాది నాలుగు చెక్‌డ్యాములు నిర్మించారు. వాటిలో ఒకటి (పక్కనున్న చిత్రం) నేలకు సమాంతరంగా నిర్మించడంతో వర్షపునీరు నిల్వ ఉండే పరిస్థితి లేదు. ఇటీవల వర్షాల నీరు చుక్కకూడా ఇక్కడకు చేరలేదు. మరో చెక్‌డ్యాం కోన సమీపంలోని గుంతలో నిర్మించారు. ఇక్కడ కూడా నీరు నిలిచే పరిస్థితి కనిపించడం లేదు. రాచర్ల మండలం అక్కపల్లిలోనూ ఇలాంటి పరిస్థితి కారణంగా నీరు మొత్తం వృథాగా పోయింది.

ఒంగోలు

విత్తు మంచిదైతే చెట్టు లోపాల్లేకుండా పెరుగుతుంది... పునాది పటిష్ఠంగా ఉంటే ఇల్లు ఎన్నాళ్లయినా నిలిచి ఉంటుంది... నేత బాగుంటే వస్త్రం మన్నిక బాగుంటుంది... ఏదైనా సరే నిర్మాణం సక్రమంగా ఉంటే ఫలితం ఆశించిన స్థాయిలో ఉంటుంది. కానీ ప్రభుత్వ నిధులతో చేపడుతున్న నిర్మాణ పనుల్లో ఇదే లోపిస్తోంది. ముఖ్యంగా గడిచిన కొద్దికాలంగా ఉపాధి నిధులతో నిర్మిస్తున్న చెక్‌డ్యాములు అందుకు ఉదాహరణలుగా నిలుస్తున్నాయి. ఇప్పుడు వర్షాలు కురుస్తుండడంతో ఈ చెక్‌డ్యాముల అసలు రంగు బయటపడుతోంది.

జిల్లాలో నిర్మించిన చెక్‌డ్యాముల బండారం ఈ నాలుగు రోజుల వర్షాలకు బయటపడుతోంది. పుల్లలచెరువు, త్రిపురాంతకం, రాచర్ల, దర్శి, ముండ్లమూరు, పెద్దారవీడు, అర్ధవీడు వంటి పశ్చిమప్రాంతాల్లో చాలాచోట్ల ఇటువంటి నాణ్యతా లోపాల కారణంగా చెక్‌డ్యాముల లక్ష్యం నెరవేరడం లేదు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలు పశ్చిమప్రాంతానికి ఊరటనిచ్చేవే. అయితే వాన నీటిని దాచుకోవాలంటే చెక్‌డ్యాములు మిగతా 11లో »

## 250 చోట్ల ఇదీ పరిస్థితి

ఊరూరా చెక్‌డ్యాముల నిర్మాణం మంచి ఆలోచన. కరవుతో ఉన్న జిల్లాకు ఇవి ఊపిరి పోస్తాయి. వర్షాల ద్వారా చేరేనీటిని ఒడిసిపట్టి నేలలకు అందిస్తాయనది ఆశయం. అందుకే జిల్లాలో గడిచిన ఏడాది కాలంగా నీరు-ప్రగతిలో భాగంగా 350 చెక్‌డ్యాములు, వాటర్‌షెడ్ పథకంలో భాగంగా 590 చెక్‌డ్యాములు నిర్మించారు. దాదాపు రూ. 50 కోట్లకు పైగా వీటి కోసం వ్యయం చేశారు. ఈ పనుల్లో అధికంగా జరిగిన ప్రాంతాల్లో ఇప్పుడు దుష్ఫలితాలు ఎదురవుతున్నాయి. పశ్చిమ ప్రకాశంలో నీరు నిలవడం లేదు. నిర్మాణాల్లో లీకులు, పక్కనున్న కట్టలు తెగడం, గట్లుపై నీరు నిలబడకపోవడం, దాదాపు 250 చెక్‌డ్యాముల్లో నీరు బయటకు వృథాగా పోతోంది.

# పరిధి దాటి... పంట నాటి...



గుండ్లకమ్మలో పంట కోసం దున్నిన భూమి

- గుండ్లకమ్మలో 12 ఎకరాల వరకు ఆక్రమణ
- పట్టించుకోని అధికార గణం... గ్రామాలకు పొంచి ఉన్న ముప్పు

కొటికలపూడి(అద్దంకి), న్యూస్‌టుడే:

గుండ్లకమ్మ నది గర్భం ఆక్రమణల పాలవుతోంది. నది దాటి చదును చేస్తూ వరి నాట్లు వేసేందుకు కొందరు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కొంత భూఆక్రమణ జరిగిపోయింది. పశుగ్రాసం పెంచినా, పంటలు పెడుతున్నా అధికార గణం కన్నెత్తి చూడడం లేదు. ఎవరో ఒకరు ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం.. అనంతరం హెచ్చరించి వదిలేయడం పరిపాటిగా మారింది. దీంతో బహుళ ప్రయోజనాలను అందించే గుండ్లకమ్మను అక్రమార్కులు వదలడం లేదు. ఇప్పటికే ఇసుక అక్రమ రవాణా పేరుతో నది గర్భాన్ని కొల్లగొట్టగా తాజాగా నది లోపలి భాగంలోకి చొచ్చుకొస్తున్నారు. ఇదిలా కొనసాగితే భవిష్యత్తులో వేలమూరిపాడు, తిమ్మాయపాలెం, దక్షిణ అద్దంకి ప్రాంతాలను వరద నీరు ముంచెత్తే ప్రమాదం ఉంది. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 24.38 మీటర్ల ఎత్తులో నీరు నిల్వ చేస్తే నదికి ఇరువైపులా ఉన్న గ్రామాలకు ముంపు తప్పదు. పాతకొటికలపూడిలో పెద్దగా నివాసాలు లేకపోయినప్పటికీ గుండ్లకమ్మ నది ఒడ్డున దున్నేసి గుండ్లకమ్మలోకి చొచ్చుకు రావడంతో ప్రమాదం పొంచి ఉంది.

### 12 ఎకరాల ఆక్రమణ

అద్దంకి పరిధిలోని పాతకొటికలపూడి అంచునే గుండ్లకమ్మ ప్రవహిస్తోంది. జలాశయంలో నీటి నిల్వ సామర్థ్యం పెంచుతున్నామని ఇప్పటికే ఆ గ్రామాన్ని ఖాళీ చేయించి వారికి పునరావాసం కల్పించారు. అయితే గత మూడేళ్లుగా ఈ ప్రాంతంలో నది ఒడ్డున ఆక్రమణలు జోరందుకున్నాయి. ఎవరూ ఈ వైపునకు రాకపోవడంతో ఆక్రమణదారుల ఆగడాలకు అడ్డు లేకుండా మిగతా 11లో »



నది గర్భంలో పెంచిన గ్రాసం

# నేడు వృత్తి విద్య టీచర్ల బదిలీల కౌన్సెలింగ్

**ఒంగోలు నగరం, న్యూస్‌టుడే:** విద్యా శాఖ పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న వృత్తివిద్య టీచర్లకు సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు పాత జడ్పీ సమావేశ మందిరంలో బదిలీల కౌన్సెలింగ్ జరుగుతుందని డీఈవో విజయభాస్కర్ తెలిపారు. 31 పాఠశాలలో 31మంది టీచర్లు రేడియో టీవీ రిపేరు, హార్టీకల్చర్, టిష్యూకల్చర్, టైలరింగ్, హౌస్‌వైరింగ్ వృత్తి విద్యను బోధిస్తున్నట్లు తెలిపారు. వారికి బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించి.. పోస్టింగ్ ఉత్తర్వులు ఇస్తామని డీఈవో పేర్కొన్నారు. దీంతో మొత్తం టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ ముగుస్తుందన్నారు.





కర్నూలు- ప్రకాశం జట్ల మధ్య పోటీ

# రోహిత్ విజృంభణ

## ❑ ప్రకాశం జట్టు ఘన విజయం

**ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే:** మొన్న లేఖజ్ సెంచరీ.. నిన్న ఎనిమిది వికెట్ల ప్రదర్శనతో నవీన్ సంచలనం.. తాజాగా రోహిత్ విజృంభణతో కర్నూలు జట్టు విలవిల్లాడింది. ఏసీఏ అండర్ -16 గ్రూప్-బి టోర్నీలో భాగంగా ఒంగోలు శర్మ కళాశాల మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో ప్రకాశం జట్టు ఘనవిజయం సాధించింది. మ్యాచ్ మూడో రోజైన ఆదివారం ప్రకాశం బౌలర్లు విజృంభించారు. రోహిత్‌కు నవీన్ తోడవ్వటంతో ప్రకాశం జట్టు, కర్నూలు జట్టుపై ఈ సీజన్‌లో 140 పరుగుల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. ఈ విజయంతో ప్రకాశం జట్టుకు ఆరు పాయింట్లు లభించాయి.

### ప్రకాశం 138/7 డిక్లేర్డ్

రెండు వికెట్ల నష్టానికి 72 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో మూడో రోజైన ఆదివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ప్రకాశం జట్టు 32.3 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 138 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ప్రకాశం జట్టులో జి. రోహిత్ 38 పరుగులు చేసి ఔటయ్యాడు. డి. సుమన్ తేజ 35, ఎ. కిరణ్ 19 పరుగులు చేశారు. కర్నూలు బౌలర్లలో ఎ. సునీల్ శంకర్ 32 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో 94 పరుగుల ఆధిక్యం సాధించిన ప్రకాశం జట్టు ప్రత్యర్థికి 233 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

### లక్ష్య ఛేదనలో కర్నూలు విఫలం

అనంతరం 233 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్నూలు జట్టు, ప్రకాశం బౌలరు రోహిత్ ధాటికి విలవిల్లాడింది. 52 ఓవర్లలో కేవలం 92 పరుగులకే కుప్పకూలి 140 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. ఈ జట్టులో ఎ. మదన్‌బాబు 35, కె. సునీల్ శంకర్ 19, ఎ. సాయి సూర్యతేజారెడ్డి 17, ఎం. మహేంద్ర యాదవ్ 10 పరుగులు చేశారు. మిగిలిన బ్యాట్స్‌మెన్ రాణించకపోవడంతో కర్నూలు జట్టు 92 పరుగులకే కుప్పకూలింది. ప్రకాశం బౌలర్లలో జి. రోహిత్ 30 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. కర్నూలు జట్టు కోల్పోయిన తొలి ఆరు వికెట్లు రోహత్ ఖాతాలోకే వెళ్లడం గమనార్హం. పి. నవీన్ 23 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు, కె. శివకుమార్ 12 పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టి తమ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.



ప్రకాశం జట్టు విజయానందం





జిల్లా బాలికలు, బాలుర జట్లు ఇవే..

# సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక

**ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే:** జిల్లా జూనియర్ బాల బాలికల సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక ఒంగోలు ఏబీఎం కళాశాల మైదానంలో ఆదివారం జరిగింది. జిల్లా వ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులకు మ్యాచ్‌లు నిర్వహించి.. జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం కార్యదర్శి బొడ్డు సుబ్బారావు తెలిపారు. ప్రక్రియను వ్యాయామోపాధ్యాయులు టి. త్రినాథ్‌బాబు, ఎస్. వినోద్, ఎం. సుబ్బారావు, ఎం. మాధవిలత, కె. శ్రీవిద్య, హ్యాండ్‌బాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. చంద్రశేఖర్‌రావు పర్యవేక్షించారు. ఎంపికైన జిల్లా జట్లు సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి మూడో తేదీ వరకూ ఒంగోలు ఏబీఎం కళాశాల మైదానంలో జరిగే మూడో రాష్ట్ర స్థాయి అంతర జిల్లాల బాలబాలికల సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటాయని వివరించారు. ఎంపికైన జిల్లా జట్ల వివరాలు ఇలా ఉన్నాయి.

**బాలుర జట్టు:** టి. నిఖిల్ భరధ్వాజ్(అల్లూరు), ఎ. నిశ్చిత్ శాంసన్ సఫర్డ్, డి. కౌశిక్(ఒంగోలు), ఎం. సునీల్(మంగమూరు), కె. అనిల్(చవటపాలెం), ఎం. ఉదయ్(మారెళ్ల), ఎస్. సన్నీ(కొండమంజులూరు), ఎం. శివశంకర్ నాయక్, కె. ప్రేమ్‌కుమార్(అర్థవీడు), టి. చిరంజీవి, టి. శివప్రకాష్(తెల్లబాడు), ఎం. మహేంద్రరెడ్డి(పర్చూరు), ఎన్. రాజమోహన్‌రెడ్డి(పొట్లూరు), వి. అనిల్(గాడిపత్రివారిపాలెం), ఎం. త్రివేంద్ర(కొత్తపాలెం), కె. దుర్గ(ముప్పవరం). **కోచ్:** త్రినాథ్‌బాబు, మేనేజరు: పి. పవన్‌కల్యాణ్.

**బాలికల జట్టు:** ఎన్. హుల్దా, ఎం. వర్షిత, వి. అతిథి(ఒంగోలు), కె. విద్యుల్లత, వి. మానస, వై. చిన్నారి(కందుకూరు), ఎం. సంధ్య(అద్దంకి), వి. గోవిందమ్మ(తెల్లబాడు), ఎస్. భవాని(చంద్రపాడు), సి. హెచ్. భార్గవి, ఎస్. దివ్య(ఇలపావులూరు), ఎస్. కావ్య, ఎం. స్రవంతి(మల్లవరం), కె. రమ్య(తాళ్లూరు), డి. గౌరీప్రియ(గురవారెడ్డిపాలెం), వి. త్రివేణి, బి. రాజ్యలక్ష్మి, కె. వి. సంధ్య(కొండమంజులూరు), సి. హెచ్. రాజ్యలక్ష్మి. **శిక్షకులు:** శ్రీవిద్య, మేనేజరు: ఎం. సుబ్బారావు


# ప్రోటోకాల్ పాటించడం తప్పనిసరి

**ఒంగోలు నగరం, న్యూస్‌టుడే:** ఈ నెల 15వతేదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులంతా తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని డీఈవో విజయభాస్కర్ ఆదేశించారు. విద్యాశాఖ డైరెక్టర్ సంధ్యారాణి ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఎంపీటీసీ సభ్యులు, ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసీ సభ్యులు జెండా ఆవిష్కరణ చేస్తారన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఇతర ముఖ్యులనూ ఆహ్వానించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి.. బహుమతులు అందజేయాలని సూచించారు. ఎక్కడా వివాదాలకు తావు లేకుండా చూడాలన్నారు.

## నెక్ కోడిగ్రుడ్ల ధరలు

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.55 పై॥
★ నెక్ విజయవాడ ఆఫీసు. ఫోన్: 0866-6582559

## చికెన్ ధరలు



కోళ్ల ఫారం ధర
బ్రాయిలర్ (వెన్‌కాబ్) (కిలో 1కి రూ.లలో)
హైదరాబాద్-77, కర్నూలు-77, విజయవాడ-78, తూర్పు, పశ్చిమ గోదావరి-77, చిత్తూరు-77, నెల్లూరు - 77, విశాఖపట్నం - 78, గుంటూరు -78, ఒంగోలు - 80.

# కూలి పనులకు వెళ్లి కానరాని లోకాలకు...



శవ పేటిక వద్ద కన్నీరుమున్నీరవుతున్న భార్య, బంధువులు

**హనుమంతునిపాడు, న్యూస్ టుడే:** ఆదివారం నాటికి వస్తానన్న భర్త శవమై ఇల్లు చేరడంతో ఆ ఇల్లాలు కన్నీరు మున్నీరైంది. స్వగ్రామంలో పనులు లేకపోవడంతో గుంటూరులోని పెదకాకాని వద్ద బేల్దారీ పనుల కోసం వెళ్లిన యువకుడు ఎనిమిది అంతస్తుల పైనుంచి జారిపడి మృత్యువాత పడిన సంఘటన కుటుంబీకులతో పాటు గ్రామస్థులను కలిచి వేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... హనుమంతునిపాడు గ్రామానికి చెందిన ఆర్నూరి లింగయ్య కుమారుడు ఆర్నూరి చెన్నారావు(24). గ్రామంలో పనులు లేకపోవడంతో కూలి పనులకు గుంటూరులోని పెద్దకాకానికి బేల్దారి పనులకు వెళ్లాడు. శుక్రవారం 8వ అంతస్తులో డ్రమ్ముపై నిల్చుని పనులు చేస్తుండగా జారి కింద పడ్డాడు. దీంతో అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబం తల్లడిల్లి పోయింది. మృతుడు చెన్నారావుకు భార్య చెన్నకు మారితో పాటు పది నెలల కుమారుడు ఉన్నాడు. మృతుని చెల్లి, అన్నయ్య దివ్యాంగులు. కుటుంబ భారాన్ని మోస్తున్న చెన్నారావు మృతితో ఆ కుటుంబం తీరని దుఃఖంలో మునిగింది. మృతదేహాన్ని ఆదివారం స్వగ్రామానికి తీసుకొచ్చారు. ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, వైకాపా మండల కన్వీనర్ వై. శ్రీనివాస రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మౌలాలి, తెదేపా నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.



బాధితుని నుంచి వివరాలు సేకరిస్తున్న ఎస్సై సురేష్

## వేర్వేరు ప్రాంతాల్లో చోరీ

**సోపిరాల (చినగంజాం), న్యూస్‌టుడే:** సోపిరాలలోని ఓ గృహంలో చోరీ జరిగింది. రెండున్నర సవర్ల బంగారాన్ని దొంగలు దోచుకెళ్లారు. ఎస్సై కొమరిశెట్టి సురేష్ తెలిపిన వివరాల ప్రకారం... సోపిరాలకు చెందిన దేశంశెట్టి సురేష్‌బాబు విద్యుత్తు ఉప కేంద్రంలో పనిచేస్తుంటారు. అతని భార్య చంద్రిక తన చెల్లెలు వివాహం కావడంతో నాలుగు రోజుల క్రితం మార్టూరు మండలంలోని తన పుట్టింటికి వెళ్లింది. సురేష్‌బాబు శనివారం రాత్రి ఇంటికి తాళం వేసి విధులకు వెళ్లారు. అర్ధరాత్రి దొంగలు ఇంటి తాళం పగలకొట్టారు. ఇంటిలోకి ప్రవేశించి బీరువాను పగలగొట్టి అందుల్లోని సురేష్‌బాబుకు చెందిన రెండు బంగారు ఉంగరాలు (రెండు సవర్లు), పిల్లలకు చెందిన నాలుగు ఉంగరాలు (అర సవరు) తీసుకెళ్లారు. ఒంగోలు నుంచి వచ్చిన డాగ్ స్క్వాడ్ సంఘటన స్థలాన్ని సందర్శించింది. బాధితుడు సురేష్‌బాబు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అలాగే మండల రెవెన్యూ కార్యాలయ సమీపంలోని ఓ ఇంటిలోనూ చోరి జరిగి రూ.1,500 నగదు, ఒక చరవాణి పోయాయి. కానీ బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడానికి ఇష్టపడలేదు.

## పురుగుమందు తాగి వ్యక్తి మృతి

**చీరాలనగర్(చీరాల పట్టణం), న్యూస్‌టుడే:** అనారోగ్య కారణంతో బాధపడుతున్న వ్యక్తి పురుగుమందు తాగి వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ సంఘటన చీరాల నగర పంచాయతీలోని పాత చీరాల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం పాత చీరాలకు చెందిన బి.శ్రీనివాసరెడ్డి(45) కొంతకాలంగా కడుపు నొప్పితో బాధ పడుతున్నాడు. ఈ క్రమంలో నొప్పి ఎక్కువగా రావడంతో ఆదివారం ఉదయం సమీపంలోని పొలంలో పురుగుమందు తాగి ఇంటికి వచ్చి పడిపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు 108 వాహనం సాయంతో చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైలు ఢీకొని మహిళ ...

**ఒంగోలు నేరవిభాగం, ఉలవపాడు – న్యూస్‌టుడే:** రైలు ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన తెట్టు స్టేషన్ పరిధిలోని చాకిచర్ల గేటు వద్ద ఆదివారం జరిగింది. ఉలవపాడు మండలం చాకిచర్లకు చెందిన చాపల లక్ష్మమ్మ(61) అనే మహిళ పట్టాలు దాటుతున్న సమయంలో రైలు ఢీకొంది. ఈ ప్రమాదంలో లక్ష్మమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం తెలిసిన వెంటనే ఒంగోలు జీఆర్పీ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. హెడ్ కానిస్టేబుల్ ఎం.జె.కిషోర్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుదాఘాతంతో రైతు ...



పొలంలో నరసయ్య మృతదేహం



నరసయ్య (పాతచిత్రం)

**మద్దిపూడి, న్యూస్‌టుడే:** వరి నారుమడికి నీరు పెట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై రైతు మృతి చెందిన సంఘటన ఆదివారం మద్దిపూడిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు స్థానిక ఎస్సీకాలనీకి చెందిన గురజాల నరసయ్య(68) తన పొలంలోని వరి నారుమడికి నీరు పెట్టేందుకు ఆదివారం ఉదయాన్నే పొలం వెళ్లారు. విద్యుత్తు సరఫరాకు ఫ్యూజ్‌లు మార్చే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు కాలికి తగలటంతో షాక్‌కి గురై అక్కడికక్కడే మృతిచెందారు. సమీప పొలాల్లోని రైతులు గమనించి సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశారు. వారు సంఘటనాస్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. నరసయ్యకు ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య మరియమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీహరి సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పొదిలి వైద్యశాలకు తరలించారు. మృతుడు ప్రస్తుతం 13వ పంచాయతీవార్డు సభ్యుడిగా కొనసాగుతున్నారు.



## అంతరాష్ట్రదొంగ కోసం పోలీసుల గాలింపు

**ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే :** మండలకేంద్రంలో మూడురోజుల క్రితం గస్తీ పోలీసులను చూసి వేగంగా వెళ్లి పోలీసుస్టేషన్ వద్ద డివైడర్‌ను ఢీ కొట్టడంతో కారును అక్కడ వదిలి పరారీ అయిన అంతరాష్ట్ర దొంగ కోసం స్థానిక పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. వదిలి వెళ్లిన కారును ( నెంబరు కే.ఏ.04జడ్ 5155) ఎస్సై సత్యనారాయణ, సిబ్బంది సోదా చేయగా రెండు సెల్‌ఫోన్లు, దొంగతనానికి ఉపయోగించే ఇనుప పరికరాలతో పాటు, కొంత గంజాయి దొరికింది. కారులో దొరికిన సెల్‌ఫోన్‌లో కాల్‌లిస్టు, ఫేస్‌బుక్ సమాచారం ఆధారంగా కారు వదిన వెళ్లిన దుండగుణ్ని పట్టుకునేందుకు పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. దొరికిన సెల్‌ఫోన్‌లో ఒకటి గుంటూరు జిల్లా కోటప్పకొండకు చెందిన రమేష్ జువారిగా పోలీసులు గుర్తించారు. రెండు నెలల క్రితం రమేష్ జువారి ఇంట్లో సెల్‌ఫోన్‌తో పాటు బంగారం చోరీ అయినట్లు తెలిసింది. కాల్‌లిస్టు ఆధారంగా కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. ఆ దొంగ పేరు పెద్దసాని తిరుపాల్‌స్వామి (వంశీ) అని, అతనిది ప్రకాశం జిల్లా పొదిలిగా పోలీసుల విచారణలో తెలిసింది. ఇతను కదిరి ప్రాంతంలోని నడిమిపల్లిలో అద్దె ఇంట్లో ఉంటునట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దుండగుడు గతంలో తెలంగాణ, శ్రీకాళహస్తి, పుట్టపర్తి, కదిరి, అనంతపురం ప్రాంతాల్లో చోరీలు చేసినట్లు తెలిసింది. వదిలివెళ్లిన కారు నెల రోజుల క్రితం రాప్తాడు వద్ద నల్లమాడ తహసీల్దార్ అబ్దుల్ హమీద్ పార్కింగ్ చేసి ఉండగా, చోరీ అయిందని పోలీసులు గుర్తించారు.

# మునేరులో బాలుడి గల్లంతు

**• రెండు కిలోమీటర్ల మేర వెతికినా లభ్యం కాని ఆచూకీ • బంధువుల్లో ఆందోళన**



మునేరు వద్ద బంధువులను విచారిస్తున్న ఎస్సై అవినాష్

**పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే:** పన్నెండేళ్ల బాలుడు గల్లంతైన ఘటన కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలు వద్ద ఉన్న మునేరులో ఆదివారం చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా దర్శి మండలం రాంచంద్రాపురం గ్రామానికి చెందిన గుర్రపుశాల ఏడుకొండలు కుమారుడు వెంకట కోటేశ్వరరావు (12) మునేరులో నీటి ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు ఎస్సై అవినాష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు తిరుపతమ్మ అమ్మవారికి మొక్కు తీర్చుకునేందుకు ఆదివారం రామచంద్రాపురం గ్రామం నుంచి ఏడుకొండలు బంధువులు సుమారు 50 మంది వరకు పెనుగంచిప్రోలు తరలివచ్చారు. వారంతా మునేటి ఒడ్డున విందు ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం అమ్మవారికి పాల పొంగళ్లు సమర్పించిన అనంతరం బంధువులంతా వంట పనుల్లో నిమగ్నమయ్యారు. ఇద్దరు మిత్రులతో కలిసి కోటేశ్వరరావు మునేరులోకి వెళ్లాడు. వారు దిగిన చోట ఏటిపాయ లోతుగా ఉండటంతో పాటు నీటి ప్రవాహం వేగంగా ఉంది. ఈత రాకపోవడంతో బాలుడు నీటిలో కొట్టుకుపోయాడు. గమనించిన మిత్రులు వెంటనే వెళ్లి ఏడుకొండలుకు విషయం చెప్పారు. వారు వచ్చి వెతికినా కనిపించలేదు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్సై అవినాష్, సిబ్బంది, స్థానికంగా ఉన్న గజఈతగాళ్లు రాత్రి 7 గంటల వరకు నదిలో సుమారు 2 కిలోమీటర్లు గాలించారు. అయినా బాలుడి ఆచూకీ లభ్యం కాలేదు. తమతో వచ్చిన బాలుడు నదిలో గల్లంతు కావడంతో మొక్కు తీర్చుకునేందుకు వచ్చిన భక్తుల్లో ఆందోళన నెలకొంది. వండుకున్న ఆహార పదార్థాలను తినకుండా రాత్రి వరకు బాలుడి కోసం వెతికారు.



మునేరులో గాలిస్తున్న గజ ఈతగాళ్లు

# భర్త ఇంటి ఎదుట వివాహిత మౌనపోరాటం

**కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే:** భర్త ఆదరించడం లేదని, అత్తమామలు వేధిస్తున్నారంటూ ఓ వివాహిత తన భర్త ఇంటి ఎదుట మౌన పోరాటానికి దిగింది. ఈ సంఘటన పట్టణంలోని కోవూరు రోడ్డు సాయినగర్ 5వ వీధిలో ఆదివారం చోటుచేసుకుంది. వివాహిత తెలిపిన వివరాల ప్రకారం.. పొన్నలూరు మండలంలోని రావులకొల్లు గ్రామానికి చెందిన పాలడుగు మౌనికను అదే గ్రామానికి చెందిన పూనాటి ప్రవీణ్‌కు ఇచ్చి గత అయిదు సంవత్సరాల క్రితం పెద్దలు వివాహం చేశారు. వివాహం అయిన కొద్ది నెలలకే దంపతుల మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ క్రమంలో అత్తమామలు మౌనికను పుట్టింటికి పంపించేశారు. ఈ సమయంలో మౌనిక వారిపై గృహహింస కేసు పెట్టగా, అత్తమామలు మౌనికపై హత్యాయత్నం కేసును పొన్నలూరు పోలీసు స్టేషన్‌లో గత మూడు సంవత్సరాల క్రితం నమోదు చేయించారు. పరస్పరం కేసులు పెట్టుకోగా.. వారి బంధువులు విషయాన్ని పెద్దమనుషుల వద్దకు తీసుకెళ్లారు. వారు రాజీ చేయడానికి ప్రయత్నించినా చర్చలు ఫలించలేదు. ఈక్రమంలో ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో మౌనిక కందుకూరులోని భర్త ఇంటి వద్దకు వచ్చి తనను ఆదరించమని వేడుకుంది. ఆ సమయంలో భర్త ఇంట్లో లేనందున అత్తామామలు ఆమె తిరిగి కాపురానికి వచ్చేందుకు ససేమిరా అన్నారు. దీంతో ఆమె ఇంటి గేటు ఎదుట మౌన పోరాటానికి దిగింది. అనంతరం మౌనిక తల్లి వచ్చి ఆమెకు మద్దతుగా అక్కడే కూర్చున్నారు. విషయం తెలుసుకున్న సీఐ కె.నరసింహారావు సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను ఫిర్యాదు రూపంలో అందజేస్తే తగిన చర్యలు తీసుకుంటానని చెప్పారు. దీనికి మౌనిక అంగీకరించలేదు. గతంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని, తనకు న్యాయం చేసే వరకు ఇక్కడే కూర్చుంటానని చెప్పింది. ఆదివారం రాత్రి పొద్దు పోయే వరకు ఆమె మౌన పోరాటం కొనసాగించింది.



భర్త ఇంటి ఎదుట కూర్చుని ఉన్న మౌనిక, పక్కన ఆమె తల్లి

## రేపు మాజీ సైనికుల సమావేశం

బేస్తవారపేట : మండలంలోని మాజీ సైనికుల సమావేశం ఈనెల 15న స్థానిక కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి ఆదివారం తెలిపారు. ఆగస్టు 15ను పురస్కరించుకొని సైనిక వందనం, అమరవీరులకు నివాళి అర్పించనున్నట్లు చెప్పారు. మాజీ సైనికులంతా తప్పక హాజరు కావాలని కోరారు. మాజీ సైనికుల సమస్యలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

## మద్యం దుకాణంపై కేసు నమోదు

కొమరోలు, న్యూస్‌టుడే : కొమరోలులో నిబంధనలు అతిక్రమించి నిర్వహిస్తున్న మద్యం దుకాణ నిర్వాహకులు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ జి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు దుకాణం తెరవాల్సి ఉండగా 8 గంటలకే తెరిచారని, అనుమతిలేని గదిలో మద్యం విక్రయించారన్న ఆరోపణలపై కేసు నమోదైందని ఎస్‌ఐ చెప్పారు.

# నీరైతే చాలు... ఎలాగుంటేనేం

### దొరికిందే మహాప్రసాదం అంటున్న జనం

అర్ధవీడు, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రజల తాగునీటి అవసరాలకు ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి తాగునీటి పథకాలను సమకూర్చినా నిర్వహణ లోపం వల్ల లక్ష్యం నెరవేరడం లేదు. వానల్లేక భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు చాలావరకూ ఒట్టిపోయాయి. దీంతో 900 అడుగుల లోతుకు వెళ్లినా డీప్‌బోర్లలో నీరు దొరకడం లేదు. లోతుకు వెళ్లినకొద్దీ అరకొరగా వచ్చే ఉప్పునీరు, సుద్దనీరు, రుచిలేని చవకల నీటినే బోరు నుంచి నేరుగా పైపుల ద్వారా కుళాయిలకు పంపిణీ చేస్తున్నారు. ఆ నీటిని తాగలేక ఇబ్బంది పడేజనం ఆర్థిక పరిస్థితి బాగుంటే శుద్ధజలాన్ని కొనుగోలు చేసి తాగుతున్నారు. పేదలైతే ఆ నీటినే తాగా రోగాల బారిన పడుతున్నారు. అక్కడక్కాడా ట్యాంకుల ద్వారా నీటిని అందిస్తున్నా క్లోరినేషన్, బ్లీచింగ్ చేయడం ఏనాడో మరచిపోయారు. నీటి పరీక్షల ఊసే లేదు. స్వచ్ఛ, పరిశుభ్ర కార్యక్రమాలు, ప్రజాప్రతినిధుల, అధికారుల పర్యటనలు ఉన్నప్పుడే తాత్కాలికంగా తాగునీటి ట్యాంకులకు బ్లీచింగ్ చేస్తున్నారు. మిగిలిన వేళల్లో బోర్ల నుంచి నేరుగా నీటిని ప్రజలకు అందిస్తున్నారు. అటవీ ప్రాంత గిరిజన తండాల్లో చేతిపంపుల చిలుం నీటినే వాడుతున్నారు.



పాపినేనిపల్లిలో నేరుగా వచ్చే బోరునీటిని పరిశుభ్రతలేని చోట పట్టుకుంటున్న దృశ్యం

#### నియోజకవర్గమంతటా ఇదే దుస్థితి

నియోజకవర్గంలోని ఆరు మండలాలను తాగునీటి కరవు వెన్నాడుతోంది. లభ్యత ఉన్న దూరప్రాంతాల్లో బోర్లు వేసి ఆ నీటిని నేరుగా పైపుల ద్వారా కుళాయిలకు సరఫరా చేస్తున్నారు. ఇలాంటి బోరు ఆరు మండలాల్లో వెయ్యి పైగానే ఉన్నాయని అంచనా. 80 ఓవర్ హెడ్, చిన్నపాటి ట్యాంకులకు నీటిని ఎక్కించి సరఫరా చేస్తున్నారు. సుమారు 50 చేతి పంపులు పనిచేస్తున్నా తుప్పు పట్టిన నీరే అందుతుంది. రోజువారీగా సుమారు 3వేల ట్రిప్పులు ట్రాక్టర్ల ట్యాంకర్ల నీటిని సరఫరా చేస్తున్నారు. ఎక్కడా నీటిని శుద్ధిచేసే విధానం మాత్రం లేదు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణ లేదు. పాలకులు నియమించిన సిబ్బంది క్లోరినేషన్, బ్లీచింగ్ తమ పని కాదన్నట్లు నీటిని సరఫరా చేస్తున్నారు. దిగువమెట్ట, బొమ్మిలింగం, గన్నేపల్లి గిరిజన తండాల్లో చెంచులు నేటికీ చేతిపంపుల నీటిని వినియోగిస్తున్నారు.




నాగులవరంలో నేరుగా పైపుల ద్వారా కుళాయిలకు నీటిసరఫరా చేసే బోరు

#### బ్లీచింగ్ చేయిస్తున్నాం

– సుకుమార్, ఈవోఆర్డీ, అర్ధవీడు

తాగునీటి ట్యాంకులను 15 రోజులకొకసారి బ్లీచింగ్ చేయాలని సూచిస్తున్నాం. నేరుగా నీటిని అందించే విధానంతో కొన్ని చోట్ల క్లోరినేషన్ చేయడం వీలుకాదు. సరఫరా చేసే ట్యాంకర్లలో కూడా నీటిని పట్టే సమయంలో బ్లీచింగ్ చేయించాలని ఆదేశించాం. సమస్య ఉన్న చోట నీటి పరీక్షలకు నీటిని పంపించాలని పాలకులకు, కార్యదర్శులకు తెలియజేస్తున్నాం. పరిశుభ్రమైన నీటిని అందించి సమస్యను పరిష్కరిస్తాం.

## శిథిలావస్థలో ట్యాంకులు



అర్ధవీడులో శిథిలావస్థకు చేరి... పాచిపట్టి నీరు లీకవుతున్న దృశ్యం

అర్ధవీడు ఓవర్‌హెడ్ ట్యాంకును సుమారు 20 ఏళ్లక్రితం నిర్మించించారు. ఇది శిథిలావస్థకు చేరింది. సుమారు 800 గృహాలకు ఈ నేరే దిక్కు. ట్యాంకు లీకేజీలతో పాసిపట్టి, నిత్యం నీరు వృథా అవుతుంది. కలుషితం అవుతుంది. బ్లీచింగ్ చేసినా పెద్దగా ఫలితం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. మండలంలో ఇలాంటివి మరో నాలుగు పథకాలు ఉన్నాయి.

#### నేరుగా నీటి సరఫరా

నాగులవరం పంచాయతీ పరిధిలో నాలుగు బోర్లు తాగునీటిని అందిస్తునాయి. వీటిలో ఒక్క బోరు నుంచి మాత్రమే ఓవర్ హెడ్ ట్యాంకుకు నీరు ఎక్కిస్తున్నారు. మిగిలిన మూడు బోర్ల నుంచి నేరుగా కుళాయిలకు నీటిని సరఫరా చేస్తున్నారు. వీటిలో ఒక బోరు నీరు చప్పగా ఉండటంతో తాగలేక డబ్బానీళ్లను కొనుగోలు చేసుకుంటున్నారు. నేరుగా పంపిణీ చేసే విధానంతో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు నీటికి గ్రామస్థులు అల్లాడిపోతున్నారు. మండలంలో ఇలాంటివి 80 పథకాలు ఉన్నాయి.

సుద్దనీరు...: గతంలో దొనకొండ, యాచవరం, బొమ్మిలింగం గ్రామాల్లో బోర్ల నుంచి వస్తున్న సుద్దనీటినే తాగి గ్రామస్థులు రోగాల బారిన పడుతున్నారు. దీంతో ఆ బోర్లను రీబోరు చేయగా అసలు నీరే పడకుండా పోయింది. నేడు ఆ గ్రామాలు ట్యాంకర్ల నీటిపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నాయి. బొమ్మిలింగం తండాలో గిరిజనులు తుప్పుపట్టిన చేతిపంపుల నీటినే తాగుతున్నారు.



బొమ్మిలింగంలో చేతిపంపు వద్ద దాహం తీర్చుకుంటున్న గిరిజన మహిళలు



నారాయణ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

## నారాయణ సేవలు ప్రశంసనీయం

కొమరోలు, న్యూస్‌టుడే : రాజుపాళెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ చేసిన ఎం.నారాయణ సేవలు ప్రశంసనీయమని జడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎస్.వెంకటనాయుడు, మాజీ ఎంపీపీ ఎన్.సుబ్బరాయుడు అన్నారు. కొమరోలులోని ఆయన గృహంలో ఆదివారం నారాయణ, రమణమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. సర్పంచి షేక్ అబ్దుల్‌ఖాదర్, మాజీ సర్పంచి చిన్న సుబ్బరాయుడు, మనోజ్ ఛారిటబుల్ ట్రస్టు ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సత్యవోలు నాయకుల రాజీనామా

సత్యవోలు (రాచర్ల) న్యూస్‌టుడే : మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబుకు మద్దతుగా తెదేపాకు రాజీనామా చేసినట్లు సత్యవోలు గ్రామానికి చెందిన మాజీ సర్పంచి పాల్గుల రంగస్వామిరెడ్డి తెలిపారు. ఆయనతోపాటు సర్పంచి భూపని వెంకటలక్ష్మమ్మ, మాజీ సర్పంచి పి.శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యుడు కత్తి డేవిడ్ తెదేపాకు రాజీనామా చేసినట్లు తెలిపారు.

## లక్ష్మీదేవిగా దర్శనం



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

బేస్తవారపేట, న్యూస్‌టుడే : శ్రావణమాసాన్ని పురస్కరించుకొని గొట్టమిండ్ల సమీప కోటా సత్యమాంబదేవి అమ్మవారు ఆదివారం లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. బోనాలు, పసుపు, కుంకుమ, చీరలు, గాజులు సమర్పించారు. కుంకుమ బండ్లు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీచక్రానికి పూజలు చేశారు. భక్తులతో ఆలయప్రాంగణం కిక్కిరిసింది. ఆలయ ప్రాంగణంలోని మణికంఠస్వామి, పుట్టల వద్ద మహిళలు పూజలు చేశారు.

అక్కపల్లి (రాచర్ల) : నంద్యాల, అక్కపల్లి గ్రామాలకు చెందిన భక్తులు కనక సురభేశ్వరికి ఆదివారం ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు చేశారు. శ్రావణమాసం ఆదివారం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి భక్తులు పొంగళ్లు వండి సమర్పించారు. అర్చకులు నారాయణ, భక్తులు పాల్గొన్నారు.

## తీగను అల్లుకున్న పాదులు కనిపించవా?

కృష్ణంశెట్టిపల్లె (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే : గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లె నుంచి కంచిపల్లె వెళ్లు రహదారిలో చప్టా వద్ద విద్యుత్తు తీగలను ఓ పచ్చని పాదు పూర్తిగా అల్లుకుపోయింది. ఈదురు గాలులు వీచిన సమయంలో చెట్ల కొమ్మలు తీగలకు తగలడం వల్ల విద్యుత్తు ప్రసారంలో అంతరాయం కలుగుతోంది. ఇప్పటికైనా విద్యుత్తుశాఖ ఉన్నతాధికారులు ఈ పాదులను తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



విద్యుత్తు తీగలను అల్లుకుపోయిన పాదు

## సాధికారిత సర్వేపై విచారణ



నర్సిరెడ్డిపల్లిలో విచారిస్తున్న ఏఈ సురేష్‌బాబు

నర్సిరెడ్డిపల్లి (కంభం), న్యూస్‌టుడే : మండలంలోని నర్సిరెడ్డిపల్లిలో గృహనిర్మాణ శాఖ ఏఈ సురేష్‌బాబు ఆధ్వర్యంలో సాధికారిత సర్వేపై గ్రామసభను నిర్వహించారు. ఇంటి నిర్మాణానికి లబ్ధిదారుల ఎంపికను చేపట్టారు. స్థలాలు ఉండి ఇంటిని నిర్మించుకునే వారి జాబితా, స్థలాలు లేనివారి జాబితాను తయారు చేశారు. నర్సిరెడ్డిపల్లిలో సర్పంచి జింకా సరస్వతి ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఈ సాధికారిత సర్వేలో పంచాయతీ సిబ్బంది పాల్గొనలేదు. కేవలం ఏఈ ఒక్కరే గ్రామాల్లో విచారణ చేపడుతున్నారు.

## ఆర్యవైశ్య పేదలకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న దాతలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు మండలంలోని వంద మంది ఆర్యవైశ్య పేదలకు ఆవోపా ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో దాతలు అందజేసిన దుస్తులను పంపిణీ చేశారు. గిద్దలూరుకు చెందిన జొన్నలగడ్డ సుబ్బారావు, సత్యనారాయణ, శ్రీనివాసులు వారి తల్లిదండ్రులు చిన్నరామయ్య, రామలక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఈ దుస్తులను అందజేశారు. ఆవోపా సంఘం అధ్యక్షుడు బొంతల రామ్మోహనరావు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి సహాయం అందజేయడం అభినందనీయమన్నారు. దాతల సహకారంతో ఆర్యవైశ్య పేద విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసినట్లు తెలిపారు. ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

#### సంచార అన్నదానం

కంభం, న్యూస్‌టుడే : స్థానిక సత్యసాయి సేవాసమితి సభ్యులు సత్యసాయి మధుర అన్న ప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం గ్రామంలోని వీధుల వెంట తిరిగి ఆకలితో ఉన్న అనార్తులకు అన్నదానం చేశారు. మంచినీటిని కూడా పంపిణీ చేశారు. కంభం సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# గిద్దలూరు

## తెరపై ఈనాడు

**గిద్దలూరు పట్టణం:** వెంకటేశ్వర- లై, నటరాజ్- జయ జానకి నాయక, కృష్ణ- నేనే రాజు నేనే మంత్రి, శ్రీనివాస- ఫిదా,. **కంభం:** వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి, స్టార్ : లై , విక్టరీ : జయ జానకి నాయక, **బేస్తవారపేట:** కళ్యాణి - జయ జానకి నాయక, ఊర్వశి - నేనే రాజు నేనే మంత్రి



## ఈనాడు మీ తోడు



మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

| | |
|---|---|
| గిద్దలూరు పట్టణం | 80085 74135 |
| రాచర్ల | 80085 74136 |
| కొమరోలు | 80085 74137 |
| కొమరోలు గ్రామీణం | 8008574138 |
| కంభం | 8008574141 |
| బేస్తవారపేట | 8008632343 |
| అర్ధవీడు | 9652372246 |

### రెడ్డిచెర్ల (కొమరోలు గ్రామీణం), న్యూస్‌టుడే:



సమస్య : రెడ్డిచెర్ల - మూలపల్లె రహదారి గోతులమై రాళ్లు తేలి ఉన్నాయి. ద్విచక్ర వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. రహదారి అభివృద్ధి చేయాలి. **– సుధాకర్‌రెడ్డి, స్థానికుడు**

**సమాధానం:** రహదారి అభివృద్ధికి నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపాం. మంజూరు అయిన వెంటనే పనులు చేపడతాం. **– నాగప్ప, ఏఈ, పీఆర్.**

### అక్కపల్లి (బేస్తవారపేట), న్యూస్‌టుడే :



సమస్య : మండలంలోని అక్కపల్లి మంచినీటి ట్యాంకు వద్ద వృథా నీరు మడుగు కట్టింది. ఆ నీరే పైపుల్లోకి వెళ్లి అపరిశుభ్రం అవుతోంది. ట్యాంకు వద్ద మడుగు తొలగించాలి. **– శ్రీనివాసులు, అక్కపల్లి**

**సమాధానం:** మంచినీటి ట్యాంకు పరిసరాలను పరిశీలించి, మురుగు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. **– అన్నమ్మ, ఈవోఆర్డీ, బేస్తవారపేట**

### మోక్షగుండం (బేస్తవారపేట), న్యూస్‌టుడే :



సమస్య : మండలంలోని మోక్షగుండం ప్రధాన రహదారిపై వర్షం నీరు నిలిచి ఉంటోంది. చిన్నపాటి వాన కురిసినా మడుగు కడుతోంది. రోడ్డుపై నడిచేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. **– వెంకటరెడ్డి, మోక్షగుండం**

**సమాధానం:** మలుపులో రహదారి తక్కువ ఎత్తులో ఉండడంతో నీరు నిలిచి ఉంటోంది. నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటాం. **– రమణయ్య, పంచాయతీ కార్యదర్శి, మోక్షగుండం**

## ద్విచక్ర వాహనం అపహరణ

**కంభం, న్యూస్‌టుడే :** స్థానిక ఎల్‌బిఎస్ నగర్‌లో నివాసం ఉంటున్న ఎం.రమేష్‌కు చెందిన (పల్సర్) ద్విచక్రవాహనం శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత అపహరణకు గురైంది. వాహనం కోసం ఎక్కడ వెతికినా కన్పించకపోవడంతో ఆదివారం రాత్రి బాధితుడు రమేష్ కంభం పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటనపై ఎస్సై రామా నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### సమృద్ధిగా నిధులు...

# బాగుపడేనా రహదారులు

❖ నెల క్రితమే విడుదలైన రూ.8.50 కోట్ల ఎస్సీఎస్టీ నిధులు ❖ పనులు నిర్ధారించలేని దుస్థితిలో అధికారులు



బురదమయమైన అర్బన్ కాలనీ మొదటివీధి



అర్బన్ కాలనీ రెండోవీధి దుస్థితి



శ్రీరామ్‌నగర్‌లో ఎగుడు దిగుడుగా ఉన్న అంతర్గత రహదారి

**గిద్దలూరు నగరపంచాయతీ పరిధి ఎస్సీఎస్టీ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి నెల క్రితం ప్రభుత్వం రూ.8.50 కోట్లు విడుదల చేసినా ఎక్కడ పనులు చేపట్టాలో అధికారులు ఇప్పటికీ నిర్ధారించలేకపోయారు. కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయలేకపోయారు. ఇటీవల గిద్దలూరుకు వచ్చిన రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి. నారాయణ డిసెంబరు చివరికల్లా ఈ నిధులు ఖర్చు చేయకపోతే మురిగిపోతాయని హెచ్చరించినా కదలిక కనిపించడం లేదు. ఈ నిధులతో పనులు పూర్తి చేస్తే మిగిలిన సుమారు రూ. 13.5 కోట్ల నిధులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. అయినా ఇక్కడి అధికారులు, ప్రజాప్రతినిధులు ఎస్సీఎస్టీ రహదారుల పనుల ఖరారులో మీనమేషాలు లెక్కిస్తున్నారు. మరోపక్క ఆయా ప్రాంతాల్లో రహదారులు సరిలేక జనం నానా కష్టాలు పడుతున్నారు.**

–న్యూస్‌టుడే ,గిద్దలూరు పట్టణం,

గిద్దలూరు నగరపంచాయతీలోని రాచర్ల రహదారిలోని ఎస్టీకాలనీ, హోసన్నా ప్రార్థనామందిరం రహదారి, ఏబీఎంపాలెం, శ్రీరామ్‌నగర్, పూసలవీధి, పీఆర్‌కాలనీ సమీప అర్బన్ కాలనీల్లో పలు రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఏబీఎంపాలెం నుంచి శ్రీరామ్‌నగర్ వరకూ కొండ దిగువన ఉన్న సుమారు కిలోమీటరు రహదారి ఎగుడుదిగుడుగా ఉంది. పైగా ఇక్కడ వీధి దీపాల్లేవు. దీంతో రాత్రుళ్లు వృద్ధులు, మహిళలు ప్రమాదాల పాలవుతున్నారు. వానాకాలంలో డా. జె. వి. బ్రహ్మం ఇంటి రహదారిలో నీరు నిల్వఉంటోంది. ఇటుగా రాకపోకలు సాగించే చిన్నారులు జారి పడుతున్నారు. కొంగళవీడు రహదారిలోని మూడు కుళాయిల వీధి- శ్రీరామ్ నగర్ రహదారిలో న్యాయవాది హిమశేఖర్ రెడ్డి ఇంటి వరకు గతంలో సిమెంట్ రహదారి పని ప్రారంభించారు. కొంత భాగాన్ని వదిలేశారు. ఆ భాగంలోని గోతుల్లో పడి జనం గాయపడుతున్నారు. పూసలవీధిలో సిమెంట్ రహదారి లేక వానాకాలం రాకపోకలు సాగించలేకపోతున్నారు. పీఆర్‌కాలనీ సమీప అర్బన్‌కాలనీలో గతంలో ఒక్క వీధిలోనే సిమెంట్ రహదారి వేశారు. మిగతా అంతర్గత రహదారులన్నీ మట్టివే. పక్క కాలువలు లేవు. దీంతో ఇళ్లలో వాడుకనీరు మట్టి రహదారిపై తిష్ట వేస్తోంది. ఈ రహదారులన్నిటిపై రాకపోకలు సాగించడానికి జనం సాహసం చేయాల్సి వస్తోంది.

### సమన్వయ లోపం...

నగరపంచాయతీకి విడుదలైన ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులతో రహదారుల అభివృద్ధి చేపట్టేందుకు పాలకులు, అధికారుల మధ్య సమన్వయం పూర్తిగా లోపించింది. ఈ నిధులను పూర్తి స్థాయిలో ఎస్సీ, ఎస్టీ నివాస ప్రాంతాల్లోనే వినియోగించాలి. అందుకు భిన్నంగా తమ ప్రాంతాల్లో ఈ నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టాలని ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిడి తేవడంతో నగరపంచాయతీ అధికారులు ఇరకాటంలో పడ్డారు. ఇప్పటికే వారు కచ్చితమైన అంచనాలు తయారు చేసినా బహిర్గతం చేసే ధైర్యం చేయలేకపోతున్నారు. ఈ పరిస్థితిపై నియోజకవర్గ ప్రజాప్రతినిధులు దృష్టి సారించి పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. నిధులు మురిగిపోతే ఎవరికి ప్రయోజనమని ప్రశ్నిస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో 'మన గుడి'

**కొమరోలు, న్యూస్‌టుడే:** కొమరోలు శివాజీనగం రామాలయంలో ఆదివారం రాత్రి మనగుడి నిర్వహించారు. తితిదే ధర్మరక్షణ పరిషత్, మండల సమరసతసేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ అవిశనేని గురవయ్య ఆధ్వర్యం వహించారు. ముందుగా ఆలయాన్ని శుద్ధి చేశారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. సిద్దేశ్వర ఆలయ అర్చకులు శివానంద శేషశయనుడు భక్తిగీతాలు ఆలపించారు. భక్తులతో భజన చేయించారు. ధర్మరక్షణ పరిషత్ ప్రతినిధులు గురవయ్య, స్వామిరంగారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## గ్యాస్ సమాచారం

**గిద్దలూరు:** విష్ణునారాయణ గ్యాస్ ఏజెన్సీలో ఆగస్టు 12న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు. ◗ శ్రీరామ భారత్ గ్యాస్ ఏజెన్సీలో ఆగస్టు 12న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు. **బేస్తవారపేట:** అనితా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 12 వరకు నమోదు చేసుకున్న వారికి సోమవారం సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకురాలు దేవదానమ్మ తెలిపారు. **కంభం:** స్థానిక రంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈనెల 11 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు నిర్వాహకురాలు కనకదుర్గాదేవి తెలిపారు.

**అర్ధవీడు:** జగదీష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 13 వరకూ నమోదు చేసుకున్న వారికి సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకుడు రఘురామ్‌రెడ్డి తెలిపారు.

## మార్కెట్ ధరలు

టమోటా-50, పచ్చిమిర్చి-45, దొండకాయలు-25, బంగాళదుంపలు-30, బెండ-30, బీట్‌రూట్-50, కాకర-70, క్యాబేజి-30, వంకాయలు-35, అల్లం-70

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే :** గిద్దలూరు నగరపంచాయతీ రాచర్ల గేటు కూడలిలోని వేణుగోపాల స్వామి దేవస్థానంలో ఆదివారం ఉదయం నుంచి కృష్ణాష్టమి వేడుకలు చేపట్టారు. ఆదివారం ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, గోపూజ, అంకురార్పణ, పంచామృత అభిషేకాలు చేపట్టారు. ఉదయం 10 గంటలకు విద్యార్థులకు భగవద్గీత పారాయణంలో పోటీలు నిర్వహించారు. విజేతలకు కమిటీ నిర్వాహకులు బహుమతులు పంపిణీ చేశారు. దేవస్థాన అధ్యక్షుడు కటారు అరుణ్‌కుమార్ యాదవ్, సభ్యులు మేకల బయన్నయాదవ్, తదితరులు పాల్గొన్నారు.



భగవద్గీత పారాయణం విజేతలకు బహుమతుల ప్రదానం

**గౌతవరం (రాచర్ల) :** గౌతవరం సమీప నామానందాశ్రమంలోని శ్రీకృష్ణ మందిరంలో సోమవారం శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు నామానందస్వామి తెలిపారు. ఉదయం 8 గంటలకు హోమం, స్వామికి అభిషేకం, అష్టోత్తర శతనామావళి, గీతా పారాయణం, ప్రత్యేక భజనలు నిర్వహిస్తారని అన్నారు.

# పరిశ్రమల వ్యర్థాలు... మోసుకొస్తున్నాయి రోగాలు!

- రొయ్యల పరిశ్రమల కార్యకలాపాలతో స్థానికుల అవస్థలు
- రోగాలతో ఆసుపత్రుల చుట్టూ ప్రదక్షిణలు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



నివాసాల మధ్య పారుతున్న పరిశ్రమల రసాయనాల నీరు

**ఉపాధినిచ్చే పరిశ్రమలే ప్రజల ఆరోగ్యాన్ని హరించివేస్తుంటే... ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న యాజమాన్యాలు కార్మికుల శ్రమను దోచుకోకుంటే... హక్కులు కాపాడాల్సిన నాయకులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంటే... ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించేవారెవరు. ఇదే పరిస్థితి సింగరాయకొండలో నెలకొంది. స్థానికంగా ఉన్న కొన్ని పరిశ్రమల నుంచి కాలుష్యకారక వ్యర్థాలు స్థానికుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఫలితంగా పరిశ్రమల్లో పనిచేసి సంపాదించిన దానికంటే రోగాల పాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ప్రాణాలు కాపాడుకోవడానికి వారు నానా అవస్థలు పడుతున్నారు.**

మూలగుంటపాడు(సింగరాయకొండ), న్యూస్‌టుడే:

మూలగుంటపాడు పంచాయతీలో ఉన్న పలు రొయ్యల శుద్ధి చేసే పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థపు నీరు స్థానికులకు చికాకులు తెచ్చిపెడుతోంది. రొయ్యలు తరలించే లారీలను రసాయనాలు వాడి నీటితో శుభ్రం చేస్తున్నారు. దీని ద్వారా వచ్చే వ్యర్థపు నీటిని కాలువల ద్వారా సమీపంలోని పొనుగోటివారి పాలెం ప్రాథమిక పాఠశాల మీదుగా వెంకటేశ్వరనగర్ 4 వీధి చివర వదులుతున్నారు. దీంతో కాలువ నుంచి వచ్చే దుర్వాసన, దోమలతో స్థానికులు నానా పాట్లు పడుతున్నారు. వర్షం పడితే దుర్వాసన మరింత పెరిగి అది పీల్చినా వాంతులవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పరిశ్రమ ప్రతినిధులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని చెబుతున్నారు.

### వ్యర్థాల ట్రాక్టర్లతో దుర్వాసన...

రొయ్యలను శుద్ధి చేసిన తరవాత వచ్చిన తలలను కొంతమంది వ్యక్తులు పరిశ్రమ నుంచి తీసుకొని వెళ్లి కోళ్ల దాణాగా తయారు చేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు నిర్వహించే ఈ అనధికార కాలుష్య కారక పరిశ్రమలు జాతీయ రహదారి, ఊళ్లపాలెం రోడ్డులో ఉన్నాయి. నిత్యం పదుల సంఖ్యలో వ్యర్థాలతో ట్రాక్టర్లు కంపెనీ నుంచి పట్టణంలోని ప్రధాన రహదారి గుండా తరలిస్తుంటారు. ఆ ట్రాక్టరు రహదారి గుండా వెళ్లినంత సేపు భరించ లేని దుర్వాసన ఆ ప్రాంతమంతా ఆవరిస్తోంది.

### అనారోగ్యాల బారిన ప్రజలు...

పరిశ్రమల వ్యర్థపు నీరు కారణంగా నీరు, వాయు కాలుష్యం జరిగి స్థానికులు చర్మ, ఉదర సంబంధిత వ్యాధులు, కీళ్లవాతంతో ఇబ్బందులు పడుతున్నారు. చాలా మందికి చర్మంపై మచ్చలు ఏర్పడ్డాయి. అలాగే దోమలు విజృంభణతో రాత్రిళ్లు నరకం అనుభవిస్తుండటమే కాకుండా విష జ్వరాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఆరు నెలల కాలంలో పొనుగోటివారి పాలెం, వెంకటేశ్వరకాలనీ ప్రజలు 24 మంది జ్వరాలతో ఆసుపత్రుల పాలయ్యారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.



వ్యర్థ నీటిని ఇంకించేందుకు ఏర్పాటు చేసిన కుంట



బయటకు వస్తున్న రొయ్యల లారీలను శుభ్రం చేసిన నీరు



కాలిపై ఏర్పడిన మచ్చలు

### మా అవస్థలు వర్ణనాతీతం



**- కసుకుర్తి కమలాకర్, వెంకటేశ్వరనగర్**

కాలనీ ఏర్పడినప్పటి నుంచి ఇక్కడే నివాసం ఉంటున్నాం. కాలనీ సమీపంలో ఉన్న ఓ పరిశ్రమ నుంచి వచ్చే మురుగు నీరు మా ఇంటి పక్క నుంచే ప్రవహిస్తుంది. దీంతో విపరీతంగా దుర్వాసన వస్తోంది. దోమలు విపరీతంగా పెరిగి జ్వరాల బారిన పడుతున్నాం. సిమెంట్ కాలువలు కట్టించి పైపుల ద్వారా మురుగు నీటిని దూరప్రాంతాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలి.

### యాజమాన్యానికి తెలియజేసినా పట్టించుకోలేదు



**- విజయమ్మ, వెంకటేశ్వరనగర్**

సమస్యలను పరిష్కరించమని కంపెనీ ప్రతినిధులకు ఆరు నెలల కాలంలో ఆరుసార్లు తెలియజేశాం. స్థానిక సర్పంచికి రెండుసార్లు ఫిర్యాదు చేసినా ఉపయోగం లేకపోయింది. కనీసం జిల్లా అధికారులయినా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

### ఆక్వా పరిశ్రమలకు నోటీసులు అందిస్తాం



**- ఎల్.బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి, మూలగుంటపాడు**

ఆక్వా పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థపు నీటి వల్ల వెంకటేశ్వరనగర్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగిస్తాం. కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాం. నీటిని మళ్లించేందుకు నోటీసులు అందిస్తాం.

# మోదీకి ఉన్న ఆదరణను ఓట్లుగా మార్చుకోవాలి

- 31 వరకు అన్ని మండల కేంద్రాల్లో తిరంగా యాత్ర
- భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునాథబాబు

**చీరాల, న్యూస్‌టుడే:** ప్రధాని మోదీకి ప్రజల్లో ఉన్న ఆదరణను ఓట్లుగా మార్చుకోవటానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, భాజపా అధ్యక్షుడు అమిత్‌షా రాష్ట్ర పర్యటనను చేపడుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యడ్లపాటి రఘునాథబాబు పేర్కొన్నారు. స్థానిక నీటిపారుదల శాఖ అతిథిగృహం ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే అమిత్‌షా పర్యటిస్తున్నారని చెప్పారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో విజయవాడ కేంద్రంగా పర్యటన చేస్తారని తెలిపారు. బూత్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి బలోపేతం చేయడమే తమ ఉద్దేశమన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు తిరంగా యాత్ర చేయాలని ఆదేశించినట్లు వెల్లడించారు. అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో 15న జెండా ఎగురవేయడంతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల గురించి ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో స్థానికంగా తయారైన వస్తువులనే ఎక్కువగా వినియోగిస్తుంటారని.. మన దేశంలో ఆ పరిస్థితి కనిపించదన్నారు. 'మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రజలందరికీ చేరువయ్యేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు మువ్వల వెంకటరమణారావు, వారణాశి మల్లికార్జునరావు, అవరపల్లి కుమార్, యడ్లపాటి స్వరూపారాణి, పార్టీ గుంటూరు జిల్లా కోశాధికారి భాస్కరరావు, పింజల భరణీరావు, నాగేశ్వరరావు, చంద్రా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న భాజపా నాయకులు

## పంద్రాగస్టుకు రూ.55 కోట్ల రుణాలు

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వెలుగు ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకల్లో డ్వాక్రా మహిళలకు రూ.55కోట్ల రుణాలు ఇవ్వాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు ప్రణాళికలు రూపొందించారు. రూ. 50.25 కోట్ల బ్యాంకు అనుబంధ రుణాలు, మిగిలిన రూ.4.75 కోట్లు స్త్రీనిధి రుణాలిచ్చేందుకు ఇప్పటికే బ్యాంకుల నుంచి అంగీకార పత్రాలు తీసుకుంటున్నారు. స్వాతంత్ర్య వేడుకల్లో మహిళలకు రుణాలు ఇచ్చేందుకు వెలుగు సిబ్బంది బ్యాంకుల సహాయం తీసుకోవాలని, మహిళల అభివృద్ధికి సహకరించాలని డీఆర్‌డీఏ పీడీ ఎం.ఎస్. మురళి వెలుగు సిబ్బందిని ఆదేశించారు.

# నష్టాల తగ్గింపుపై దృష్టి

❖ ఆర్టీసీ కమర్షియల్ ఈడీ శశిధర్

**చీరాల, న్యూస్‌టుడే:** నష్టాల్లో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించడానికి ప్రయాణికులపై భారం పడకుండా వాణిజ్యపరమైన అంశాలపై దృష్టి పెట్టినట్లు ఆర్టీసీ కమిర్షియల్, ప్రోడక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.శశిధర్ తెలిపారు. ఆదివారం చీరాల డిపోను ఆయన ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం రూ.500 కోట్ల నష్టంతో ఆర్టీసీ ఉందని చెప్పారు. దీన్ని అధిగమించేందుకు బస్టాండ్లలో ఉన్న వాణిజ్యపరమైన అవకాశాలను పరిశీలించి సద్వినియోగం చేసుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అవకాశం ఉన్న అన్నిచోట్లా మిని థియేటర్లు ఏర్పాటు చేయడానికి టెంటర్లు పిలుస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 39 చోట్ల టెంటర్లు పిలిచామన్నారు. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తులు చేసుకొవచ్చని సూచించారు. నేరుగా జాయింట్ కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకుంటే అవసరమైన ఎనిమిది శాఖల వద్ద వారే అనుమతులు ఇప్పిస్తారని, ఇది చాలా సులువైన పద్ధతి అని చెప్పారు. థియేటర్ నిర్మాణాల కోసం టెండర్లు పారదర్శకంగా ఉంటాయని పేర్కొన్నారు. చీరాల ప్రాంతంలోని అన్ని రకాల వ్యాపారులు తమ వస్తువులను తక్కువ ధరకే పార్శిల్‌లు పంపవచ్చునని పేర్కొన్నారు. అంతకుముందు కార్మికులతో గేటు మీటింగ్ నిర్వహించారు. డిపోను లాభాల బాట పట్టించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరెడ్డి, సీఐ శ్యామల, కార్మికులు పాల్గొన్నారు. ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా ఈడీని కలిసి స్థానిక సమస్యలు వివరించారు.



కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న శశిధర్



# మేలుకున్నారు

❖ గుండ్లకమ్మ నీటికి నడకలు ❖ రెండు వేల ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం
❖ రంగయ్యనాయుడు చెరువుకు నీరు మళ్లేలా చేసిన రైతులు

## రైతులు బాగు చేయించిన కాలువకట్ట

చినగానిపల్లి (రాచర్ల) న్యూస్‌టుడే : ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా మేలుకున్నారు చినగానిపల్లి రైతులు. ఎదురుగా గుండ్లబ్రహ్మేశ్వర జలాశయ పనులు జరుగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా తమ చేలకు నీరొచ్చే కాలువ రూపం చెడిపోవడంతో 500 బోర్లలో భూగర్భ జలమట్టం పెరగడానికి అవసరమైన నీరు చేరే అవకాశాలు సన్నగిల్లాయి. మరో పక్క గతేడాది గుండ్లకమ్మకు ఉద్ధృతంగా నీరొచ్చినా జలాశయ కొత్తకట్ట తెగిపోయి నీరంతా వృథాగా పోయింది. నీరు ఇంకక ఇక్కడ భూగర్భ జలాలు పెరగలేదు. ఈ దశలో ఆ కాలువను సరి చేసుకుంటే తమ రెండు వేల ఎకరాల పొలాలు పచ్చని పంటలతో కళకళలాడతాయని భావించిన వారు సొంత నిధులు వెచ్చించి, కాలువకు మరమ్మతులు చేయించుకున్నారు, గుండ్లకమ్మ ద్వారా చోళ్లవీడు రంగయ్యనాయుడు చెరువుకు నీరు చేరే కాలువ కట్టకు జేసీబీ సమకూర్చుకుని మరమ్మతులు చేయించుకున్నారు.

### ఇదీ నాలుగు చెరువుల కథ

చోళ్లవీడు రంగయ్యనాయుడు చెరువు విస్తీర్ణం : 40 ఎకరాలు. ప్రత్యక్ష ఆయకట్టు : వందెకరాలు, పరోక్ష ఆయకట్టు : 500 బోర్ల కింద రెండువేల ఎకరాలు. ఈ చెరువుకు గుండ్లకమ్మ నీరే ఆధారం. పూర్వం గుండ్లకమ్మకు అడ్డంగా రామన్న కతువ (ఆనకట్ట) నిర్మించారు. అక్కడి నుంచి చోళ్లవీడు రంగయ్యనాయుడు చెరువుకు నీరు సరఫరా జరిగేలా ఒక కాలువ, ఆకవీడు దొడ్డేటిచెరువు, తురకవానిచెరువు, అచ్చంపేట ఇప్పర్లపల్లి వాని కుంటకు మరో కాలువ తవ్వారు. ఏటా ఒక్కసారి గుండ్లకమ్మ నీరొచ్చినా ఈ చెరువులు నిండి అలుగులు పారతాయి. ఈ చెరువులకు నీరు చేరితే నాలుగు పంచాయతీల పరిధిలోని 9 గ్రామాల రైతులకు ప్రయోజనం చేకూరుతుంది.

### తెగిపోయిన కాలువ కట్టలు

రెండేళ్ల క్రితం గుండ్ల బ్రహ్మేశ్వర జలాశయం పనులు ప్రారంభించారు. ఈ పనుల్లో భాగంగా రామన్నకతువను తొలగించారు. ఈ పనుల్లో పై నాలుగు చెరువులకు నీరెళ్లే కాలువ కట్టలూ తెగిపోయాయి. దీనికి స్పందించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి గతేడాది తక్షణ పనుల కింద జలాశయ అధికారులతో నాలుగు చెరువులకు నీరు వెళ్లేలా తాత్కాలికంగా కాలువలు తవ్వించారు. ఈ కాలువల ద్వారా రంగయ్యనాయుడు చెరువుకు మాత్రమే అలుగుపారి చోళ్లవీడు, చినగానిపల్లి గ్రామాలకు తాగునీరు అందింది. ఆకవీడు ప్రాంత చెరువులకు నీరు చేరే కాల్వ గతేడాది గుండ్లకమ్మ ఉద్ధృతికి కొట్టుకుపోవడంతో తురకవానికి చెరువుకు కొద్దిగా నీరు చేరినా నెలలోగా ఇంకిపోయింది. అప్పటి నుంచి ఈ ప్రాంత ప్రజలు తాగు నీటికోసం ట్యాంకర్లపైనే ఆధారపడుతున్నారు.

### మూడుచోట్ల వృథాగా పోయిన నీరు

వారం రోజులుగా నల్లమల అడవుల్లో పడిన భారీ వర్షం కారణంగా రెండు సార్లు గుండ్లకమ్మకు నీరు ప్రవహించింది. మొదటి సారి నీరు జలాశయం మట్టంవరకే వచ్చింది. శనివారం ఉదయం నుంచి నీరు కిందకు ప్రవహిస్తుండగా కాలువ గట్లు సరిలేక ఎగువన మూడు చోట్ల నీరు వృథాగా పోవడాన్ని గుర్తించారు. ఇదే కొనసాగితే చోళ్లవీడు రంగయ్యనాయుడు చెరువుకు నీరు చేరే పరిస్థితుల్లేవని తేలడంతో చోళ్లవీడు, చినగానిపల్లి రైతులు నీరుపోకుండా చర్యలు తీసుకోవాలని తలచారు. రూ. 15 వేల విరాళాలు పోగుచేసుకున్నారు. పలువురు రైతులు కాలువ మొత్తం తనిఖీ చేశారు. జేసీబీని రప్పించి గండ్లు పూడ్పించారు. ఇంకా ఒకటి రెండు చోట్ల కాలువకట్ట బలహీనంగా ఉందని, తెగిపోతే మరమ్మతులు చేసుకుంటామని రైతులు చెబుతున్నారు.



కాలువ ద్వారా చెరువుకు చేరుతున్న నీరు

### అత్యధిక బోర్లకు ప్రయోజనం

– తుమ్మకుంట నాగేశ్వరరావు, రైతు



గండ్లకమ్మ ద్వారా రంగయ్యనాయుడు చెరువుకు నీరు చేరితే చోళ్లవీడు, చినగానిపల్లి, అక్కపల్లి, జేపీచెరువు గ్రామానికి చెందిన అత్యధిక బోర్లకు ప్రయోజనం చేకూరుతుంది. రెండు వేల ఎకరాల్లో వీటి కింద పంటలు పండించుకోవచ్చు. ఆరుతడి పంటలు సాగుచేసుకుని మంచి దిగుబడులు సాధించవచ్చు. ఏటా ఈ చెరువుకు నీరు చేరడంతో వాణిజ్య పంటలు వేస్తున్నాం.

### రైతుల సహకారంతో మరమ్మతులు

– వెంకటనారాయణ, రైతు



చినగానిపల్లి రైతులు ఒకరి కొకరు సహకరించుకుని డబ్బులు పోగుచేసుకున్నారు. ఈ నిధులతో తెగి కాలువగట్టుకు మరమ్మతులు చేయించారు. ఉదయం నుంచి చెరువుకు నీరు చేరుతుంది. మరో మూడు రోజులు నీరు చేరితే చెరువు అలుగుపారుతుంది.





మాట్లాడుతున్న స్పీకర్ కోడెల శివప్రసాదరావు

# సేవతోనే నిజమైన గుర్తింపు

☛ స్పీకర్ కోడెల శివప్రసాదరావు ☛ అట్టహాసంగా లయన్స్ గవర్నర్ ప్రమాణస్వీకారోత్సవం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: డబ్బు ఉంటే హోదా రాదు.. సమాజ సేవతోనే గుర్తింపు లభిస్తుందని అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. త్రోవగుంట సమీపంలోని విష్ణుప్రియ కన్వెన్షన్ హాలులో ఆదివారం జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ 38వ గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో కోడెల ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 316 హెచ్ గవర్నర్‌గా నియమితులైన నామినేని మోహనరావుతో ప్రమాణం చేయించారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ కొన్ని నగరాల్లో లయన్స్ సభ్యత్వం లభించడం అంత సులభతరం కాదని, క్లబ్ నిర్వహణ ఎంతో పకడ్బందీగా ఉంటుందన్నారు. చాలా మందికి డబ్బున్నా, ఏ విధంగా సమాజానికి సేవ చేయాలో అర్థం కాదని, అలాంటి వారికి లయన్స్‌క్లబ్ సేవామార్గం చూపిస్తుందన్నారు. డబ్బు లేకుండానూ సమాజ సేవ చేయవచ్చన్నారు. బహిరంగ మల విసర్జన లేకుండా ప్రజలకు అవకగాహన కల్పించడానికి డబ్బుతో పని లేదని.. ఎవరికి తోచిన సాయం వారు చేస్తేనే సమాజం అభివృద్ధి చెందుతందని అన్నారు. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛాంధ్రప్రదేశ్ అంశాలపై ప్రజలను చైతన్యపరచాలని కోరారు. మరో ముఖ్యఅతిథి వైద్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ తానూ కైకలూరులో లయన్స్ సభ్యుడిగా ఉన్నానని, సేవ చేసేవారిపై నమ్మకం కలిగితే ఎంతో మంది సహకారం అందిస్తారన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా ప్రభుత్వం ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. ఈ ఏడాది ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు లక్ష మందికి భోజనాలు పెడతామని లయన్స్ ప్రతినిధులు తెలిపారని, కచ్చితంగా వారి సేవలను వినియోగించుకుంటామన్నారు. మరో అతిథి అటవీ, పర్యావరణశాఖ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ లయన్స్ గవర్నర్‌గా తానూ పని చేశానని, సేవా కార్యక్రమాల్లో కలిగే సంతృప్తి మరెందులోనూ ఉండదన్నారు. కొత్తగా ఎన్నికైన పాలకవర్గం శాశ్వతంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. లయన్స్ ఇంటర్నేషనల్ మాజీ డైరెక్టర్, మాజీ ఎమ్మెల్సీ చిగురుపాటి వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కరణం బలరామకృష్ణమూర్తి, పోతుల సునీత, లయన్స్ ప్రతినిధులు ఆళ్ల వెంకటేశ్వరరావు, వైస్ గవర్నర్ ఏవీఆర్ ప్రసాద్, కార్యదర్శి ఎన్.వెంకటేశ్వర్లు, సిహెచ్ హరిప్రసాదరావు, కార్యనిర్వాహక కమిటీ సహాధ్యక్షుడు నిడమానూరి నాగేశ్వరరావు, పి.ప్రకాష్ బాబు, విష్ణువర్ధనరావు, ఈదర రంగారావు తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ డైరీని ముఖ్యఅతిథులు ఆవిష్కరించారు.

## జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ భవనం ప్రారంభం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు ఆదివారం ఒంగోలులో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఒంగోలు రంగారాయుడు చెరువు సమీపంలోని పశుగణాభివృద్ధి సంస్థ ప్రాంగణంలో రూ.60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. నూతన భవనం ఆవరణలో నిర్వహించిన పశుపూజ, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్‌తోపాటు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, రాష్ట్ర అటవీ పర్యావరణశాఖ మంత్రి శిద్దా రాఘవరావు, జడ్పీ అధ్యక్షుడు ఈదర హరిబాబు, ఎమ్మెల్సీలు కరణం బలరామకృష్ణమూర్తి, పోతుల సునీత, పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు రవీంద్రనాథ్ ఠాగూర్, ఆర్డీవో కె.శ్రీనివాసరావు, జిల్లా పశు గణాభివృద్ధి సంఘం ఛైర్మన్ అవనీంద్రప్రసాద్, డీఎల్‌డీఏ కార్యనిర్వహణాధికారి బీవీఆర్ ప్రసాద్, తహసీల్దారు శశికుమార్, పశువైద్యాధికారి కాట్రగడ్డ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నూతన భవనం ప్రారంభోత్సవంలో స్పీకర్ కోడెల, మంత్రి కామినేని శ్రీనివాస్ తదితరులు

## శిద్దా దంపతులకు శుభాకాంక్షలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదివారం రాష్ట్ర అటవీ పర్యావరణశాఖ మంత్రి శిద్దా రాఘవరావును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. షష్టి పూర్తి మహోత్సవాన్ని పురస్కరించుకుని రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. శిద్దా నీతివంతమైన రాజకీయవేత్త అని, ఆయన జీవితం బంగారు భవిష్యత్తు కావాలని ఆకాంక్షించారు. మంత్రి కామినేని మాట్లాడుతూ శిద్దా స్నేహ స్వభావం కలిగిన మంచి వ్యక్తి, సౌమ్యులని, వారి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మంత్రి తనయుడు సుధీర్‌బాబు, శాసనమండలి సభ్యులు కరణంబలరామకృష్ణమూర్తి, పోతుల సునీత పాల్గొన్నారు.



శిద్దా దంపతులకు స్పీకర్ తదితరుల శుభాకాంక్షలు

# స్నేహ బృందం.. పర్యావరణ యజ్ఞం...



- విద్యార్థులకు బహుమతిగా మొక్కలు
- పేర్లు పెట్టి సంరక్షిస్తున్న రేపటి పౌరులు
- ఆదర్శంగా కనిగిరి, పీసీపల్లి ప్రభుత్వ పాఠశాలలు

భూమిపై మొక్కలు, చెట్ల ప్రాధాన్యం ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. మనిషి మనుగడకు అవసరమైన ప్రాణ వాయువును అందించేది అవే. పర్యావరణ పరిరక్షణకూ అవే కీలకం. మారుతున్న పరిస్థితుల్లో అటవీ విస్తీర్ణం క్రమేపీ తగ్గుతోంది. నగరాలు, పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా పచ్చదనం కూడా కనుమరుగవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రతి ఒక్కరూ పదే పదే చెబుతూనే ఉన్నారు. అయితే ఆచరిస్తున్న వారే తక్కువగా ఉంటున్నారు. అయితే పర్యావరణ పరిరక్షణలో మేము సైతం అంటూ విద్యార్థుల బృందాలు ముందుంటున్నాయి. ఇలాంటి క్రతువును కనిగిరి, పీసీపల్లి మండలాల్లోని కొన్ని పాఠశాలల విద్యార్థులు యజ్ఞంలా చేపడుతున్నారు. మొక్కలు నాటి ఆనక చేతులు దులుపుకోకుండా.. వాటిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. పెంచి పెద్ద చేసి ఇతరులకూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇవీ ఆ వివరాలు మరి...

–న్యూస్‌టుడే, కనిగిరి

## పేర్లు పెట్టి మరీ సంరక్షిస్తారు...

కనిగిరి మండలంలోని పాతపాడు జడ్పీ ఉన్నత పాఠశాల, కొత్తఏరువారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, పీసీపల్లి మండలంలోని మల్లికుంటపల్లి వేపగుంపల్లి, మెట్లవారిపాలెం, పెదవరిమడుగు ప్రాథమిక పాఠశాలల్లో మొక్కలను నాటి సంరక్షించే ప్రక్రియ రెండేళ్లుగా సాగుతోంది. ఆయా బడుల ఆవరణల్లో నాటిన ఒక్కో మొక్కకు దేశ నాయకులు, మహనీయుల పేర్లు పెడతారు. అనంతరం వాటిని విద్యార్థులు బృందాలుగా ఏర్పడి సంరక్షించుకుంటున్నారు. మొక్కలకు నిత్యం నీరు పోయడం.. పాదులు చేయడం.. పశువుల బారి నుంచి కాపాడేలా కంచెను ఏర్పాటు చేయడం. . వంటి పనులను దినచర్యలో భాగంగా ఖాళీ సమయాల్లో చేపడుతుంటారు. ఇక్కడ నాటిన మొక్కలకు భగత్‌సింగ్, ఝాన్సీలక్ష్మీబాయి, సరోజనీనాయుడు, సుభాష్ చంద్రబోస్, గాంధీ, పూలే వంటి వారి పేర్లు పెట్టడం విశేషం. ప్రస్తుతం వర్షాకాలం.. మొక్కలు నాటి సంరక్షించడానికి అనువైన సమయం. ఆయా పాఠశాలల్లోని స్నేహ బృందాల మాదిరిగా ఇతర పాఠశాలల్లోనూ శ్రద్ధ తీసుకుని మొక్కలను నాటి సంరక్షిస్తే పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుతుంది. ఆ దిశగా మనవంతు ప్రయత్నం చేద్దాం మరి...

## దేశ నాయకుల పేర్లతో...

పీసీపల్లి మండలం మల్లికుంటపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు వీరు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన కొండలరావు ఆయా సందర్భాల్లో మొక్కలను విద్యార్థులకు బహుమతిగా ఇచ్చారు. పాఠశాల ఆవరణలో నాటిన విద్యార్థులు వాటికి సుభాష్‌చంద్రబోస్, తిలక్, గాంధీ అంటు పేర్లు పెట్టారు. నాటిన వాటిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ఫలితంగా ఇప్పుడు పాఠశాల ఆవరణ మొత్తం పచ్చటి మొక్కలతో కళకళలాడుతోంది.



మల్లికుంటపల్లి ప్రాథమిక పాఠశాలలో మొక్కలను సంరక్షించుకుంటున్న విద్యార్థులు

## రెండేళ్లుగా.. కంటికి రెప్పలా...

చిత్రంలోని ఈ విద్యార్థుల పేర్లు మానస, సృజన, రాధ, కల్యాణి. వీరు కొత్త ఏరువారిపల్లి పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. రెండు సంవత్సరాల క్రితం అంటే ఎనిమిదో తరగతి చదివే సమయంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీహరి వీరికి మొక్కలు బహుమతిగా ఇచ్చి సంరక్షించాలని సూచించారు. అప్పటి నుంచి విద్యార్థులు జాగ్రత్తగా పెంచుతూ వస్తున్నారు. అంతే ఆరోజు నుంచి ఇచ్చిన పది మొక్కలను ఇలాగే ప్రతిరోజూ నీళ్లు పోస్తూ వాటిని బతికించారు. ప్రస్తుతం వీటికి చుట్టూ కంచె వేసి సంరక్షిస్తున్నారు. పాఠశాలలో ఆహ్లాకర వాతావరణం ఏర్పాటుకు తమవంతు కృషి చేస్తున్నారు.



మొక్కల సంరక్షణలో మానస బృందం

## మొక్కలకు మహనీయుల పేర్లు...

ఈ చిన్నారులు పీసీపల్లి మండలం పెదవరిమడుగు ప్రాథమిక పాఠశాల విద్యార్థినులు. రెండేళ్ల క్రితం వీరు మొక్కలు నాటారు. వీటికి లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు వంటి పేర్లు కూడా పెట్టి సంరక్షించుకుంటూ వస్తున్నారు. ప్రతి రోజూ మొక్కలకు నీళ్లు పోయడం.. మొక్కల బాగోగులు చూసుకోవడం వీరి దినచర్యలో ఓ భాగం. ఫలితంగా మొక్కలు పెరిగి పెద్దవి అవుతున్నాయి. అలా పాఠశాల ఆవరణలో పచ్చదనానికి తమవంతు కృషి చేస్తున్నారు.



పెదవరిమడుగులో మొక్కకు నీరు పోస్తున్న లక్ష్మీ బృందం

## దినచర్యలో ఓ భాగంగా...

వీరు పీసీపల్లి మండలం వేపగుంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు. ఇక్కడ విద్యార్థులు బృందాలుగా ఏర్పడ్డారు. ప్రధానోపాధ్యాయుడు పవని రమేష్ బహుమతిగా ఇచ్చిన మొక్కలను పాఠశాల ఆవరణ, బయట నాటారు. అంతటితో తమ పని అయిపోయిందని చేతులు దులుపుకోలేదు. వాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టారు. ప్రతి రోజూ మొక్కలకు నీరు పోయడం.. పాదులు చేయడం వంటి పనులను దినచర్యలో భాగంగా చేసుకున్నారు. ఇలా నాటి సంరక్షిస్తున్న మొక్కలకు భగత్‌సింగ్ వంటి స్వాతంత్ర్య, దేశ నాయలకు పేర్లు పెట్టుకున్నారు.



వేపగుంపల్లి ప్రాథమిక పాఠశాలలో...

## పుట్టిన రోజు గుర్తుగా...

ఈ చిత్రం పీసీపల్లి మండలం మెట్లవారిపాలెం ప్రాథమిక పాఠశాలలోనిది. ప్రతి విద్యార్థి పుట్టిన రోజుకు మొక్కలను బహుమతిగా ఇచ్చి నాటించడం ఇక్కడ ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తున్న భాస్కర్‌రెడ్డికి అలవాటు. ఇలా ప్రతి విద్యార్థి తన పుట్టిన రోజు సందర్భంగా నాటిన మొక్కలను వారే సంరక్షించుకుంటున్నారు. ఫలితంగా ఇప్పుడు ఆ పాఠశాల ఆవరణ మొత్తం మొక్కలతో నిండి పచ్చదనంతో కళకళలాడుతోంది. పరిసరాలు ఆహ్లాదకర వాతావరణాన్ని సంతరించుకున్నాయి.



మెట్లవారిపాలెం ప్రాథమిక పాఠశాలలో మొక్కకు నీరు పోస్తున్న చిన్నారులు

## కలిసికట్టుగా సంరక్షణ...

ఈ చిత్రంలో కనిపిస్తున్నది కనిగిరి మండలం పాతపాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు. ఈ బడి ఆవరణలో విద్యార్థులందరు కలిసి దాదాపు 300లకు పైగా మొక్కలు నాటారు. విద్యార్థులు బృందాలుగా ఏర్పడి మొక్కలకు పేర్లు పెట్టుకుని సంరక్షిస్తున్నారు. వీరి కృషి ఫలితంగా ప్రస్తుతం పాఠశాల ఆవరణ మొత్తం రకరకాల మొక్కలతో కనిపిస్తోంది. ఎదిగిన మొక్కలతో ఆ ప్రాంతం పచ్చదనం పరుచుకుంది.



పాతపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో మొక్కకు పాదులు చేస్తున్న విద్యార్థులు

# ఎకోదంతుడే.. ఎంతో మేలు..



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విగ్రహాల అందజేత

వేటపాలెం, న్యూస్‌టుడే: 'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత... దీన్ని ఆచరించటం వల్ల భూమిపై ఉన్న ప్రాణి కోటికి ఎంతో ఉపయోగం... అయితే దీన్ని చాలా మంది విస్మరించటంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి... ఇలాంటి వాటిలో ఏడాదికోసారి నిర్వహించే వినాయక ఉత్సవాల్లో వినియోగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు కూడా ఒకటి. రసాయనాలు కలిసిన రంగులు వేసిన విగ్రహాలను వినియోగిస్తుండటంతో పర్యావరణానికి హాని కలుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కొన్ని సంస్థలు ఏకంగా మట్టి విగ్రహాలను తయారు చేసి పండగ ముందురోజే భక్తులకు ఉచితంగా అందజేస్తున్నాయి. పర్యావరణ సహితంగా నిర్వహించుకునే పండుగలే ఎంతో మేలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడేందుకు తమవంతు ప్రయత్నం చేస్తున్నాయి.

**హృదయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...** బండ్ల బాపయ్య హిందూ ఉన్నతపాఠశాలలో 1988లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులందరు కలిసి హృదయ వెల్ఫేర్ అసోసియేషన్‌గా ఏర్పడ్డారు. సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఏటా వినాయక చవితి పండుగ ముందు రోజున స్థానిక కూడలిలో దాదాపు వెయ్యి విగ్రహాల వరకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఇలా క్రతువును గడిచిన ఆరేళ్లుగా కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది కూడా పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

**రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో...** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గడిచిన మూడేళ్లుగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నారు. విగ్రహాలతో పాటు పూజా సామగ్రి, పూజా విధానం పుస్తకాన్ని వేటపాలెం పురవీధుల్లో తిరిగి పండగ ముందు రోజు అందజేయటం విశేషం. ఈ ఏడాది కూడా వీటిని అందజేయాలనే కృతనిశ్చయంతో ఉన్నట్టు క్లబ్ సభ్యులు పేర్కొన్నారు.



హృదయ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున మట్టి విగ్రహాల పంపిణీ

# సముద్ర తీరం.. మనసు పెడితే స్వర్గధామం...



- అభివృద్ధి చేస్తే పర్యాటకులకు ఆహ్లాదం
- ప్రభుత్వాల ప్రకటనతో ఆశల చిగుళ్లు
- తీర ప్రాంత వాసులకూ ఉపాధి అవకాశాలు

గుడ్లూరు, న్యూస్‌టుడే:

సముద్ర తీర ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయనున్నట్టు ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న ప్రాంతాల్లో జిల్లా ఒకటి. దాదాపు 102 కిలో మీటర్ల మేర జిల్లాలో తీర ప్రాంతం ఉంది. ఈ ప్రాంతంలోని గ్రామాల్లో కొద్దిపాటి అభివృద్ధి పనులు చేపడితే పర్యాటకులను విశేషంగా ఆకట్టుకోవడానికి వీలుంటుంది. ఇందులో మరీ ముఖ్యంగా రామాయపట్నం తీర ప్రాంతం ఒకటి. ఇప్పటికే ఈ ప్రాంతానికి పర్యాటకులు అధికసంఖ్యలో తరలి వస్తుంటారు. ఆ పక్కనే ఉన్న గుడ్లూరు మండలంలోని గ్రామాలైన ఆవులవారిపాలెం, కర్లపాలెం, మొండివారిపాలెం తీరాలూ ప్రశాంతతకు., ఆహ్లాదకర పరిసరాలకు పేరొందాయి. వీటిలో కొద్దిపాటి వసతులు కల్పిస్తే పర్యాటకుల సంఖ్య పెరిగేందుకు అవకాశాలున్నాయి. రామాయపట్నంతో పాటు గుడ్లూరు మండలంలో తీరప్రాంతం సుమారు నాలుగు కి.మీ. పొడవుంటుంది. ప్రస్తుతం రామాయపట్నంలో మాత్రమే విశ్రాంతి గృహాలుండటంతో ఎక్కువగా సందర్శకులు అక్కడికే వెళ్తుంటారు. పర్వదినాల సమయంలో కూడా ఇక్కడ రద్దీ ఉండటంతో పలువురు అసౌకర్యానికి గురవుతున్నారు. ఇదే సమయంలో పక్కనే రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న కర్లపాలెం సముద్ర తీరానికి రాకపోకలకు వీలుగా ఏర్పాట్లు చేస్తే ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది.



కర్లపాలెంలోని సముద్ర తీర ప్రాంతం



రామాయపట్నంలో నిర్మించిన విశ్రాంతి గృహాలు

## అలల వద్దకే వాహనాలు వెళ్లే వీలు...

గుడ్లూరు మండలంలోని కర్లపాలెం రామాయపట్నానికి కేవలం రెండు కి.మీ. దూరంలో ఉంది. గ్రామానికి సమీపంలోని సముద్ర తీరం ఆహ్లాదకరంగా ఉంటుంది. రామాయపట్నంలోలా పడవలు ఎక్కువగా ఉండకపోవడంతో పర్యాటకులుకు వీలుగా ఉంటుంది. ఇంకొక ప్రధానమైన అనుకూలం వాహనాలు నేరుగా సముద్రపు అలల సమీపంలోకి వెళ్లే అవకాశం ఉండటం.. పర్యాటకులకు ఇది ఎంతో అనుకూలంగా ఉంటుంది. కర్లపాలెం, ఆవులవారిపాలెం, మొండివారిపాలెంలలో సముద్రానికి దగ్గరలోనే మంచినీటి బావులున్నాయి. దీంతో పర్యాటకులకు ఇవి ఎంతగానో ఉపయోగపడే అవకాశం ఉంది.

- కర్లపాలెంలోని సముద్ర తీరం గ్రామానికి దగ్గరగా ఉంటుంది. నేరుగా వాహనాలు తీరం వరకు వచ్చే అవకాశం ఉంది. ఎటువంటి రద్దీ లేకపోవడంతో తీరంలో ప్రశాంతంగా సేద తీరడానికి అనుకూలంగా ఉంటుంది.
- ఆవులవారిపాలెం సమీపంలోని తీరప్రాంతం మత్స్యకారులతో నిత్యం సందడిగా ఉంటుంది. పర్యాటకులు వేటకు వెళ్లొచ్చిన మత్స్యకారుల వద్ద చేపలను కూడా కొనుగోలు చేయడానికి వీలుంటుంది.
- కర్లపాలెం వద్ద విశాల సముద్రతీరం ఉంది. ఇక్కడ సముద్రంలో సుమారు ఇరవై మీటర్ల వరకు ఎటువంటి లోతు ఉండదని స్థానిక మత్స్యకారులు తెలిపారు. పర్యాటకులు సముద్ర స్నానాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయొచ్చని.. ఎటువంటి అసౌకర్యం ఉండదని మత్స్యకారులు వివరించారు.
- కర్లపాలెం, ఆవులవారిపాలెం, మొండివారిపాలెంలలో సేద తీరే నిర్మాణాలు ఏర్పాటు చేస్తే పర్యాటకులకు అనుకూలంగా ఉంటుంది. ప్రస్తుతం రామాయపట్నంలో నిర్మించిన భవనాల చుట్టూ చిల్లచెట్లు పెరిగి అధ్వానంగా మారాయి. వీటిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.
- తీర ప్రాంతాల అభివృద్ధితో సందర్శకులు పెరిగి పరిసర గ్రామాల వారికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పలువురు తెలిపారు. అధికారులు ఈ దిశగా కృషి చేయాల్సి ఉంది.



తీర ప్రాంతంలో ఇలాంటి విడిది కేంద్రాలు నిర్మించాలి...

# ఊళ్లంతా.. పెరటి పంటలంట..

- ▲ పొదుపు రుణాల సద్వినియోగం
- ▲ ఇసుక నేలల్లో ఆకుకూరలు, కూరగాయల సాగు
- ▲ కుటుంబాలను పోషించుకుంటున్న మహిళలు



పాలకూర తోటలో కలుపు మొక్కలను తీస్తున్న మహిళలు

**పరిస్థితులు మారాయి. ఇంటిలో ఒక్కరే సంపాదిస్తే బతుకు బండి నడిచే రోజులు కావివి. వేణ్నీళ్లకు చన్నీళ్లులా మహిళలూ ఇప్పుడు తమకు అందుబాటులో ఉన్న ఉపాధి మార్గాలను వెతుక్కుంటున్నారు. ఈ క్రమంలోనే చినగంజాం ప్రాంతానికి చెందిన పలువురు ఇసుక నేలల్లో పెరటి పంటల సాగు చేపడుతూ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. ఆకుకూరలు, కూరగాయల సాగుతో జీవనోపాధి పొందుతూ కుటుంబాల పోషణలో కీలక పాత్ర పోషిస్తున్నారు.** –న్యూస్‌టుడే: చినగంజాం



పెరుగు తోటకూర సంరక్షణ పనుల్లో మహిళలు

**ఏ ఏ గ్రామాలంటే...:** మండల పరిధిలోని కొత్తపాలెం, మున్నంవారిపాలెం, మూలగానివారిపాలెం, రాజుబంగారుపాలెం, పెదగంజాం, సోపిరాల, మోటుపల్లి, కడవకుదురు తదితర గ్రామాలకు చెందిన మహిళలు సుమారు యాభై ఎకరాల ఇసుక భూముల్లో గోంగూర, పెరుగు తోటకూర, మెంతు, పాల కూర తదితర ఆకుకూరలు, పొట్ల, బీర, వంకాయ, కాకర, బెండ, దొండ తదితర కూరగాయల సాగు చేస్తున్నారు. ఒక్కొక్కరు అయిదు నుంచి పది సెంట్ల విస్తీర్ణంలో వీటిని సాగు చేస్తున్నారు. ఈ విస్తీర్ణాలలో సాగు చేసే వారికి ఫలసాయం వచ్చే నాటికి విత్తనాలు, ఎరువులు, విద్యుత్తు ఛార్జీలు, కూలీ తదితర ఖర్చులు కలిపి రూ.3 వేల వరకు అవుతుంది. ఫలసాయం రెట్టింపుగా వస్తుండటంతో ఆదాయం సమకూరుతోంది. ఆకు కూరలైతే నాటిన నాటి నుంచి 50 రోజుల్లో ఫలసాయం చేతికి అందుతోంది. కూరగాయలు అయితే నాలుగైదు నెలల పాటు ఫలసాయం వస్తుందని మహిళలు తెలిపారు. మెంతు కూర వంటివి అయితే నెలలో మూడుసార్లు సాగు చేయవచ్చునని.. ఒక పంట పూర్తి కాగానే అదే భూమిలో వారం రోజుల వ్యవధిలో మరల కూరగాయలు, ఆకుకూరల సాగు చేపడుతున్నారు. ఇలా పెరటి పంటలపై ఆధారపడి వందలాది మంది జీవిస్తుండటం విశేషం.



ఏపుగా పెరిగిన పెరుగు తోటకూర

**పట్టణాల్లో విక్రయాలు...:** ఆయా గ్రామాల్లో పండించిన ఆకు కూరలు, కూరగాయలను చీరాల, ఒంగోలు వంటి మార్కెట్లకు తీసుకెళ్లి వ్యాపారాలు చేస్తున్నారు. కొందరు ఇళ్ల వెంట తిరిగి విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. బ్యాంకుల నుంచి పొదుపు సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను ఆకుకూరలు, కూరగాయల సాగుపై పెట్టుబడిగా పెడతారు. వీటిని సకాలంలో తిరిగి చెల్లిస్తుంటారు. రోజుకు ఒక్కో మహిళ రూ.300లు వరకు ఆదాయం పొందుతున్నట్టు తెలిపారు. సుమారు 500 మంది మహిళలు ఇలా పెరటి పంటల సాగులో నిమగ్నమయ్యారు. కూలి పనులకు వేరే ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఉన్న ఊళ్లోనే తామే ఆకుకూరలు సాగు చేసుకొని విక్రయించుకుంటూ ఉపాధి పొందుతుండటం ఆనందంగా ఉందని పలువురు తెలిపారు.

### బిడ్డలిద్దరినీ చదివించుకుంటున్నాం...



నా భర్త శ్రీనివాసరెడ్డి సహకారంతో ప్రస్తుతం సుమారు అర ఎకరం ఇసుక భూముల్లో ఆకుకూరలు, కూరగాయల సాగు చేస్తున్నాను. పొదుపు సంఘం ద్వారా బ్యాంకు రుణం తీసుకుని పెట్టుబడి పెట్టాను. తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లిస్తున్నాను. ఆకు కూరలు, కూరగాయల సాగు వచ్చే ఫలసాయంతో కొంత పొదుపు చేసి కుమార్తెను ఇంజినీరింగ్, కుమారుడుని బీఎస్సీ కంప్యూటర్ చదివిస్తున్నాం.

–కొనసం వెంకటేశ్వరమ్మ, మహిళ రైతు, రాజుబంగారుపాలెం

### కూరగాయల సాగుతో జీవనోపాధి...



మా కుటుంబ సభ్యుల సహకారంతో పది సెంట్ల విస్తీర్ణంలో ఆకు కూరలు సాగు చేస్తున్నాను. పండించిన ఆకుకూరలను ఇంటింటికీ తీసుకెళ్లి విక్రయిస్తాను. రోజుకు రూ.300లు ఆదాయం వస్తుంది. పొదుపు సంఘాల ద్వారా తీసుకున్న బ్యాంకు రుణాన్ని తిరిగి సకాలంలో చెల్లిస్తూ, ఇద్దరు పిల్లలను పది, ఏడో తరగతి చదివించుకుంటున్నాం.

–ద్వారం సుబ్బమ్మ, మహిళ రైతు, కుక్కలవారిపాలెం

హాయ్! బుజ్జీ!!

# కృష్ణా ముకుందా మురారీ!

చిన్ని కన్నయ్య పుట్టిన రోజు కృష్ణాష్టమి. ఈ పండగ వచ్చిందంటే మన దేశమంతా సందడే సందడి. వీధి వీధినా ఉట్లు కొడుతూ, గోపాలుణ్ని భక్తిగా ఆరాధిస్తూ అన్ని చోట్లా వేడుకలే. ఈ సందర్భంగా కృష్ణుడికి సంబంధించిన కొన్ని విశేషాలు తెలుసుకుందామా!



## ఎత్తైన గుడి!

- ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి గుడిగా 'బృందావన చంద్రోదయ మందిర్' రికార్డులకెక్కింది.
- దీని ఎత్తు 700 అడుగులు అంటే దాదాపు 70 అంతస్తుల భవనమంత ఎత్తు.
- ఇదున్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని బృందావన్‌లో.
- 2014లో ప్రారంభమైన దీని నిర్మాణం మరికొంత కాలంలోనే పూర్తికానుంది.
- పండగ సందర్భంగా ఇక్కడి రాధాకృష్ణుల విగ్రహ మూర్తులకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.





## శ్రీకృష్ణునికీ ఉందో మ్యూజియం

- ఈ మ్యూజియం పేరు 'శ్రీకృష్ణ సంగ్రహాలయ్.'
- హరియాణాలోని కురుక్షేత్రలో ఉంది.
- రకరకాల కృష్ణుడి ప్రతిమల్ని ఇక్కడ చూడొచ్చు. కళాకారులు వేసిన కళాఖండాలు ఓవైపు కనువిందు చేస్తాయి. శిలలతో చెక్కిన శిల్పాలొకవైపు; మట్టి, కంచుతో తయారుచేసిన రకరకాల విగ్రహాలు మరోవైపు దర్శనమిస్తాయి.
- అర్జునుడికి కృష్ణుడు భగవద్గీతను బోధించడం, అంపశయ్యపై ఉన్న భీష్ముడు... లాంటి మహాభారతంలోని సన్నివేశాలు ఇక్కడ నిలువెత్తు బొమ్మల రూపంలో కనువిందుచేస్తాయి.

## మీకు తెలుసా?

- ఈ పండగను మనతోపాటు నేపాల్, బంగ్లాదేశ్, ఫిజి, పాకిస్థాన్... దేశాల్లోనూ చేసుకుంటారు.

## చేత వెన్నముద్ద!

- చిన్ని కృష్ణుడి వెన్న ముద్ద తమిళనాడులోని మహాబలిపురంలో ఉంది.
- వాస్తవానికి ఇది ఓ పెద్ద రాయి. దీని పేరే 'కృష్ణుని వెన్న ముద్ద'.
- కన్నయ్య ఓసారి అమ్మ మజ్జిగ కుండలోని వెన్నముద్దను దొంగిలించి తెచ్చాడని, అదే ఇక్కడ రాయి రూపంలో మారిందని చెబుతారు.



- దాదాపు ఆరు మీటర్ల ఎత్తు, ఐదు మీటర్ల వెడల్పు ఉన్న ఇది 250 టన్నులకు పైగా బరువుంటుందట.
- పూర్తిగా ఏటవాలు ప్రదేశంలో కొంచెం మాత్రమే భూమిపై ఆనుకుని ఉంటుందిది. చూస్తే అమ్మో కిందికి దొర్లి పడిపోతుందేమోనని భయమేస్తుంది. అలా ఎప్పుడైనా జారిపోతుందేమోనని దీన్ని ఇక్కడి నుంచి కదల్చడానికి చాలా ప్రయత్నించారు. 1908లో ఒకసారి ఏడు ఏనుగులతో దీన్ని పక్కకి లాగించారు. అంతకంటే ముందు పల్లవ రాజైన నరసింహ వర్మన్ సైతం దీన్ని జరిపించేందుకు ప్రయత్నించారు. అయితే 1200 ఏళ్లుగా ఇది ఒక్క అంగుళమైనా కదలకుండా అలానే ఉంది.



## ఐదు తేడాలు కనుక్కోండి





జవాబులు: చిలిపిప్రశ్న: గంగా! చెప్పగలరా: మాధవుడు
ఐదు తేడాలు కనుక్కోండి: మురళి, నెమలీక, వెన్న, కుండ, కడియం

కలలుకంటూ కూర్చుంటే పని అణువంతైనా ముందుకు సాగదు, కష్టపడితేనే పూర్తవుతుంది
- భగవద్గీత

## పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!
- flute = వేణువు
- నవనీతం = తాజావెన్న

## నవ్వుల జల్లులు!

**మొదటివ్యక్తి:** నాలుగో నెంబరు ప్లాట్‌ఫారానికి ఎలా వెళ్లాలండీ?
**రెండో వ్యక్తి:** ప్లాట్‌ఫారం టిక్కెట్టు కొనుక్కుని!
- దండెం రాజయ్య, డోర్నకల్

**టీచర్:** గోపీ అదేంటి? సగం పుస్తకం చింపేశావు?
**గోపి:** మీరే కదా టీచర్ పొదుపుగా ఉండాలన్నారు. అందుకే మరో సగం ఇంట్లో దాచా.
- ఎం. లింగమూర్తి, నల్లగొండ

## చిలిపి ప్రశ్న

వేగంగా పరిగెత్తే నది?
- రెడ్డి రామలక్ష్మి, కాకినాడ

## చెప్పగలరా?

మాటలో ఉన్నా కానీ ఆటలో లేను,
ధరంలో ఉన్నా కానీ వరంలో లేను,
ఆవులో ఉన్నా కానీ ఆకులో లేను,
పాడులో ఉన్నా కానీ పాములో లేను.
ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

## కృష్ణయ్య నామాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| L | H | R | S | H | I | K | E | S | H | A |
| Y | M | A | F | X | Y | T | Q | Y | Q | P |
| Z | U | L | C | T | R | V | K | A | H | A |
| F | R | Z | L | Y | G | N | D | M | R | R |
| P | L | M | U | K | U | N | D | A | D | M |
| T | I | G | N | L | I | T | D | L | B | A |
| Z | D | G | F | V | M | O | A | V | L | D |
| X | H | L | O | C | M | R | Z | R | D | H |
| K | A | G | G | A | Y | K | R | L | G | A |
| L | R | Q | D | C | N | R | M | D | G | V |
| M | A | D | H | U | S | U | D | A | N | A |

GOVINDA, MUKUNDA, HRSHIKESHA, MADHAVA, MURLIDHARA, ACYUTA, DAMODARA, MADHUSUDAN

## కిట్టయ్యవే అన్నీ!

ఇక్కడున్న సినిమా పేర్లు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి.

శ్రీకృష్ణ పాండవీయం, శ్రీకృష్ణ విజయం, శ్రీకృష్ణ సత్య, శ్రీకృష్ణమాయ, శ్రీకృష్ణతులాభారం, కృష్ణ లీలలు. ముకుంద, మురారి, గోపాల గోపాల, కన్నయ్యకిట్టయ్య, శ్రీకృష్ణార్జునయుద్ధము

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| గో | శ్రీ | కృ | ష్ణ | స | త్య | శ్రీ | ము |
| పా | కృ | ష్ణ | కు | క | ణి | రా | ద్ధ |
| ల | ష్ణ | లీ | య | న్న | రి | శ్రీ | యు |
| గో | తు | ల | మా | య్య | ము | కృ | న |
| పా | లా | లు | ష్ణ | కి | కుం | ష్ణ | ర్జు |
| ల | భా | రా | కృ | ట్ట | ద | వి | ష్ణా |
| రు | రం | ధ | శ్రీ | య్య | స | జ | కృ |
| శ్రీ | కృ | ష్ణ | పాం | డ | వీ | యం | శ్రీ |

# 'ఆదాయం' కోసం అడ్డదారులు

- ఆలయాల విభజనలో సిబ్బంది చేతివాటం
- తప్పుడు లెక్కలతో పెత్తనం కాపాడుకునే యత్నం

పర్చూరు, న్యూస్‌టుడే

ఆదాయం ఆధారంగా ఆలయాల పర్యవేక్షణ బాధ్యతల బదలాయింపు నిబంధనకు కిందిస్థాయి అధికారులు విజయవంతంగా గండి కొడుతున్నారు. తప్పుడు లెక్కలు చూపుతూ... పెత్తనం, తమ 'ఆదాయం' చేజారిపోకుండా జాగ్రత్త పడుతున్నారు. దేవాలయాల పర్యవేక్షణ బాధ్యత వార్షిక ఆదాయం ప్రాతిపదికన నిర్ణయించారు. మూడేళ్ల పాటు ఆదాయం వరుసగా పెరిగితే పై అధికారి పర్యవేక్షణలో చేర్చాలి. ఏటా రూ.2 లక్షల లోపు ఆదాయం ఉన్న దేవాదాయ సంస్థలు సహాయ కమిషనర్ పరిధిలో ఉంటాయి. రూ.2 లక్షలు దాటితే రూ.25 లక్షల వరకు ఉప కమిషనర్ పరిధిలో ఉంటాయి. రూ.25 లక్షలు దాటితే ఆర్జేసీ లేదా కమిషనర్ పరిధిలో చేర్చాలి. భూముల కౌలు తద్వారా ఆదాయం పెరుగుతున్నా ఆయా సంస్థలు పై అధికారి పరిధిలోకి వెళ్లకుండా లెక్కల్లో చేతివాటం ప్రదర్శిస్తున్నారు సిబ్బంది. మార్చిలోపు ఆదాయం వచ్చినా రశీదులు రాయకుండా ఏప్రిల్ ఒకటి తర్వాత రాస్తున్నారు. దీని వల్ల మూడేళ్లు వరుసగా ఆదాయం పెరగకుండా దస్త్రాల్లో జాగ్రత్తలు పడుతున్నారు. సంస్థలకు సంబంధించి నిధులు ఖర్చు చేయాలంటే ఉన్నతాధికారుల అనుమతి ఉండాలి. అదే విధంగా ఏటా బడ్జెట్ అనుమతులు తీసుకోవాలి. అందువల్ల సహాయ కమిషనర్, ఉపకమిషనర్ పరిధి దాటకుండా కిందిస్థాయి ఉద్యోగులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. లావాదేవీల్లో భారీగా వెనకేసుకునే అవకాశాలుండడంతో కొందరు అధికారులు కూడా దీనికి సహకరిస్తున్నారు.

### కొరవడిన పర్యవేక్షణ

జిల్లావ్యాప్తంగా ఇలాంటివి అనేకం ఉన్నాయి. దేవాదాయ సంస్థల ఆదాయం, వాటి నిర్వహణను పూర్తిస్థాయిలో పరిశీలించే పరిస్థితి జిల్లాలో కొరవడింది. కిందిస్థాయి ఉద్యోగులు నిధుల దుర్వినియోగం, నిబంధనలు బేఖాతరు చేస్తున్నా పట్టించుకోకపోవడమే ఇందుకు నిదర్శనం. పర్చూరు మండలం చెరుకూరు ఆలయాలు, పర్చూరు గ్రూపు, ఇడుపులపాడు గ్రూపులకు మేనేజర్‌గా పనిచేసిన ఎన్.ఎస్.ప్రసాద్ సంస్థలకు చెందిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు నగదుగా మార్చుకోవడం, కౌలు ఆదాయం బ్యాంకు ఖాతాల్లో జమ చేయకుండా అయిదేళ్లుగా వాడుకోవడం ద్వారా దాదాపు రూ. 3 కోట్లు దుర్వినియోగం చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోలేదంటే వారి పర్యవేక్షణ ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కారంచేడు గ్రూపు, పూనూరు, అడుసుమల్లి గ్రూపుల పరిధిలో పనిచేసిన మరో ఈవో టి.నాగేశ్వరరావు మూడేళ్లు దేవాదాయ సంస్థల ఆదాయం బ్యాంకు ఖాతాల్లో జమ చేయకుండా దుర్వినియోగం చేసినా దేవాదాయశాఖ ఉన్నతాధికారులు మిన్నకుండడం అనుమానాలకు తావిస్తోంది.


ఉప్పుటూరులోని వేంకటేశ్వరస్వామి ఆలయం

#### మచ్చుకు కొన్ని...

జిల్లాలో 1684 దేవాదాయ సంస్థలు ఉన్నాయి. వీటిలో 268 చెరువులు, సత్రాలు కాగా మిగిలినవి ఆలయాలు. 6 ఎ కమిషనర్ పరిధిలో 11, 6 బి ఉపకమిషనర్ పరిధిలో 52 , 6 సి సహాయ కమిషనర్ పరిధిలో 1612 సంస్థలు ఉన్నాయి. ఆదాయం ఉన్నా సంబంధిత అధికారి పరిధిలో కాకుండా దిగువస్థాయిలో అధికారి పర్యవేక్షణలో ఉన్న కొన్ని దేవాదాయ సంస్థలను పరిశీలిద్దాం.

- *పర్చూరు మండలం చెరుకూరులోని శ్రీ అగస్త్యేశ్వర, త్రివిక్రమస్వామి వార్ల ఆలయాలకు 350 ఎకరాల మాన్యం ఉంది. 2102-13లో రూ.35.96 లక్షలు, 2013-14లో 50.81 లక్షల ఆదాయం వచ్చింది. 2015-16లో కేవలం రూ.22 లక్షలు మాత్రమే చూపారు. మూడో సంవత్సరం కూడా ఆదాయం పెరిగితే ఉపకమిషనర్ పరిధి దాటి ఆర్జేసీ పరిధిలోకి వెళతుందనే భయంతో తర్వాత సంవత్సరం ఆదాయాన్ని తగ్గించి చూపారు. కౌలు సొమ్ము చెల్లించిన తర్వాతనే భూములు సాగుచేసుకునేందుకు రైతులను అనుమతిస్తారు. దీన్ని పరిశీలిస్తే ప్రతి ఏటా కౌలు సొమ్ము ఆగస్టు లేదా సెప్టెంబరులోపు వసూలు కావాలి. 2015-16లో రూ.62 లక్షలు, 2016-17లో రూ.51.97 లక్షల ఆదాయం చూపడం గమనార్హం.
- పర్చూరు మండలం ఉప్పుటూరులోని శ్రీవేంకటేశ్వర స్వామి (జనరల్) ఆదాయం 2012-13లో రూ. 3.97 లక్షలు, 2103-14లో రూ. 3.97 లక్షలు, 1014-15లో రూ. 3.12 లక్షలు, 2015-16లో రూ. 4.89 లక్షల ఆదాయం వచ్చింది. వీటి ప్రకారం ఈ ఆలయాన్ని ఉపకమిషనర్ పరిధిలో చేర్చాలి. కాని సహాయ కమిషనర్ పరిధిలోనే ఉండడం గమనార్హం.
- యద్దనపూడి మండలం జాగర్లమూడిలోని శ్రీచెన్నకేశవ, వేణుగోపాలస్వామి ఆలయాల ఆదాయం గత నాలుగైదేళ్లుగా ఏటా రూ.9 లక్షల వరకు వస్తుంది.
- భైరవకోనలోని శివాలయం వార్షికాదాయం రూ.10 లక్షలపైబడి ఉన్నా సహాయ కమిషనర్ పరిధిలోనే ఉంది.
- కొత్తపట్నం గ్రూపు పరిధిలోని దేవాలయాల ఆదాయం రూ.20 లక్షలు దాటినా సహాయ కమిషనర్ పరిధిలోనే ఉండడం గమనార్హం.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

పొన్నలూరు, న్యూస్‌టుడే: అర్థరాత్రి అక్రమంగా రేషన్‌బియ్యం తరలిస్తున్న లారీని విజిలెన్స్ అధికారులు నిఘా వేసి పట్టుకున్న సంఘటన పొన్నలూరులో ఆదివారం జరిగింది. వారు తెలిపిన వివరాల ప్రకారం ఏపీ26 టీబీ 9400 నంబరు గల మినీ లారీలో శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత 30 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తుండగా విప్పగుంట వెళ్లే మలుపు వద్ద విజిలెన్స్ అధికారులు వెంబడించి పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న లారీని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. చోదకుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు విజిలెన్స్ విభాగం సీఐ భూషణం తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని వీఆర్వోలు పవన్‌కుమార్, కోటయ్యల సమక్షంలో స్థానిక రెండో చౌక దుకాణం డీలర్‌కు అప్పగించామన్నారు. విజిలెన్స్ డీఎస్పీ శంకరరెడ్డి ఆదేశాల మేరకు పలుచోట్ల కాపుకాచి దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సదరు బియ్యం కనిగిరి ప్రాంతాలకు చెందినవని, కందుకూరుకు చెందిన ఓ వ్యక్తి ఆధ్వర్యంలో తరలిస్తున్నట్లు అధికారుల విచారణలో చోదకుడు చెప్పినట్లు సమాచారం.


జరుగుమల్లి: పట్టుకున్న బియ్యం, నిందితులతో ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది

### జరుగుమల్లిలో 60 బస్తాలు..

పైడిపాడు(జరుగుమల్లి), న్యూస్‌టుడే: నల్లబజారుకు అక్రమంగా తరలిస్తున్న చౌకదుకాణ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలోని చిర్రికూరపాడు గ్రామ కూడలిలో వద్ద ఆదివారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. ఇన్‌ఛార్జి ఎస్సై చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు పైడిపాడు నుంచి కావలికి ఓ వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో చిర్రికూరపాడు వద్ద మాటువేసి బియ్యం తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్నామన్నారు. వాహనంలో 60 బస్తాల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి, వాహనాన్ని సీజ్‌చేసి, బియ్యాన్ని తరలిస్తున్న జల్లెడ రాంబాబు, మద్దసాని వేణును అదుపులోకి తీసుకొన్నామన్నారు. దీనికి సంబంధం ఉన్న మోచర్ల రవి, పోతురాజుల కోసం గాలిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.



క్షతగాత్రులు మహమ్మద్ వజీద్, అమీరాబేగం

## రోడ్డు ప్రమాదంలో అయిదుగురికి గాయాలు

సీతారాంపురం (మద్దిపాడు), న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఉంచిన వేగ నిరోధక బోర్డును కారు ఢీకొన్న సంఘటనలో అయిదుగురికి గాయాలయ్యాయి. మద్దిపాడు మండలం సీతారాంపురం వద్ద ఆదివారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... హైదరాబాద్‌లోని అమీర్‌పేటకు చెందిన మహమ్మద్ వజీద్ అనే వ్యక్తి ఓ శుభకార్యం నిమిత్తం కుటుంబసభ్యులతో కలిసి కారులో నెల్లూరు బయలుదేరారు. సీతారాంపురం వద్దకు రాగానే... రహదారిపై వాహనాల వేగం నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన వేగనిరోధక బోర్డులను వీరి వాహనం ఢీకొని పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వజీద్, డ్రైవర్ సంతోష్, అమీరాబేగం, సాజిద్, హుస్సేన్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.


సంతోష్



సాజిద్

# నీతి తప్పింది... నీరు నిలవనంది...!

(మొదటిపేజీ తరువాయి)

తప్పనిసరి. దానికి తగ్గట్లు మంజూరయ్యాయి. కానీ ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయి పనులను పంచుకోవడంతో జిల్లాలో ఏడాది కాలంగా చేపడుతున్న నిర్మాణాల్లో నాణ్యత లోపాలు బయటపడుతూనే ఉన్నాయి. ఫలితంగా వర్షం నీళ్లు నిలవడం లేదు. రాజకీయ ఒత్తిళ్లతో అధికారులు ఏంచేయలేకపోయారు. ఈ నిర్మాణాల్లో లోపాలు ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయి. పశ్చిమ ప్రాంతంలోని దర్శి, గిద్దలూరు, యర్రగొండపాలెం, అద్దంకి, మార్కాపురం నియోజకవర్గాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. యథేచ్ఛగా అవసరాలు పట్టించుకోకుండా కేవలం కాసుల కోసమే నిర్మాణం చేశారు. ఇప్పుడు వీటిలో చాలావరకు నీటిని వృథా చేస్తున్నాయి. అవసరానికి నీటిని దాచేందుకు కూడా వీలు లేకుండా కట్టలు తెగుతున్నాయి, అడుగులు పగులుతున్నాయి. మట్టి కొట్టుకుపోతోంది.

**నిర్మాణ సమయంలోనే లోపాలు...!:** ఏదైనా నిర్మాణం బాగుంటేనే లక్ష్యం నెరవేరేది. చెక్‌డ్యాముల నిర్మాణంలో ఇది లోపించింది. కారణం ఈ పనులన్నీ స్థానిక రాజకీయ నేతలు పూర్తిచేయడమే. ఉపాధిహామీ నీరు-ప్రగతిలో చేపట్టిన చెక్‌డ్యాముల నిర్మాణ బాధ్యతలను స్థానిక నాయకులే(జన్మభూమి కమిటీ సభ్యులు) తీసుకున్నారు. ఒక్కో దానికి రూ. 5 లక్షలు నుంచి 10 లక్షల వ్యయంతో నిర్మించారు. గత ఏడాది అక్టోబరు నుంచి ఈ ఏడాది మే నెల వరకు ఎక్కువగా నిర్మాణాలు పూర్తిచేశారు. అవసరం ఉన్నచోట, లేనిచోట, స్థలంలో నీరు నిలవని చోట, వాగుల్లోను... ఇలా ఎక్కడికక్కడ నిర్మాణాలు చేపట్టారు. నాణ్యత ప్రమాణాలు పాటించలేదు. పగుళ్లు వచ్చాయి, చాలాచోట్ల పాత చెక్‌డ్యాములకే తిరిగి హంగులు అద్దారు. ఆ ఫలితంగా ఇవన్నీ ప్రస్తుతం నీరు నిలవడం లేదు. ఈ విషయమై డ్వామా పీడీ పోలప్ప వివరణ ఇస్తూ చెక్‌డ్యాముల్లో నాణ్యత లోపాలుంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు. సామాజిక తనిఖీ, ఇతర బృందాల తనిఖీల ద్వారా పనుల విషయంలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపైనా విచారణ జరుపుతామని పేర్కొన్నారు.


మార్కాపురం మండలం రాజుపాలెంలో అడుగున మట్టి కొట్టుకుపోవడంతో నీరు నిలవని చెక్‌డ్యాం


కంభం మండలం తురిమెళ్ల గ్రామంలో కోన వద్ద గుంతలో నిర్మించిన చెక్‌డ్యాం

# పరిధి దాటి... పంట నాటి...

(మొదటిపేజీ తరువాయి)

పోయింది. ఈ ఆక్రమణల గురించి పూర్వ తహసీల్దారు హెచ్చరికలు జారీ చేసినా ఫలితం లేదు. ఆక్రమణదారులు ప్రస్తుతం ఏకంగా యంత్రాలతో మట్టి చదును చేసి గుండ్లకమ్మలోకి చొచ్చుకు వచ్చారు. దీంతో కొటికలపూడి-వేలమూరిపాడు ఎస్సీ కాలనీ మధ్య గుండ్లకమ్మ నది వెడల్పు గణనీయంగా తగ్గిపోయింది. ఇప్పటికే అక్రమ ఇసుక రవాణా పేరుతో గుండ్లకమ్మను గుల్లబరుస్తుండగా తాజాగా ఆక్రమణల పేరుతో మరింత కుదిస్తున్నారు.

### నదిలోనే పంటల సాగు

మండల పరిధిలోని రామాయపాలెం, తిమ్మాయపాలెం, దక్షిణ అద్దంకి సమీపంలోని గుండ్లకమ్మ నదిలో సుమారు వంద ఎకరాల వరకు ఆక్రమణలు పెరిగిపోయాయి. గత మూడు సంవత్సరాలుగా నదిలో నీటి ప్రవాహం లేకపోవడంతో ఎవరికి ఇష్టమొచ్చిన చోట వారు దుక్కులు చేసి జొన్న, సజ్జ, పశుగ్రాసం పెంచుతున్నారు. మరింత మంది వరినాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. మరో వైపు కొందరు వ్యక్తుల ఆగడాలతో నది గర్భం డంపింగ్ యార్డుగా మారిపోయింది. మృత కళేబరాలు, తొలగించిన ఇళ్ల వ్యర్థాలను గుండ్లకమ్మలో గుమ్మరిస్తుండడంతో నది అందవిహీనంగా తయారైంది. దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించి గుండ్లకమ్మ ప్రశస్తిని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

### గుండ్లకమ్మను పరిరక్షించాలి

-కె.శ్రీనివాసరావు, ఒంగోలు ఆర్డీవో

గుండ్లకమ్మ నదిలో ఆక్రమణలను గుర్తించి గతంలో ఒకసారి అడ్డుకట్ట వేశాం. మరోసారి ఇలా దురాక్రమణ చేసేవారి విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం. తహసీల్దార్‌తో మాట్లాడి గుండ్లకమ్మ పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం.



ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

ప్రతిభ

# అంతిమ రుణదాత ఎవరు...?

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

### భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయిల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

### పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

### కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం.
  - కిష్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాత్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

### భారత రిజర్వ్ బ్యాంక్

- ⋆ భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ. 5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.
- ⋆ 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పూర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

### ఆర్‌బీఐ లక్ష్యాలు

ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం

బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం

సి) పటిష్ఠమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.

డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.

ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.

ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

### ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వర్తిస్తుంది.

**1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణి చేసే గుత్తాధిపత్యం:**

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ. 2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

- ⋆ ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.
- ⋆ 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.
- ⋆ కరెన్సీ జారీకి రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ. 200 కోట్ల మేర బంగారం, రూ. 200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ. 400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

**2. ప్రభుత్వ బ్యాంకు:**

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

**3. బ్యాంకులకు బ్యాంకు:**

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

**4. అంతిమ రుణదాత:**

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

**5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:**

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

**6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:**

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

**7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:**

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

**8. పర్యవేక్షక విధులు:**

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

**9. అభివృద్ధిపరమైన విధులు:**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

- ⋆ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.
- ⋆ పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్లను, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.

### ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

***ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:***

ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ

బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం

సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం

డి) ఆదాయ అసమానతలు తగ్గించడం

ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం

ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం

జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

### ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు: అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

- ⋆ పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.
- ⋆ గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

# IBPS - RRBs Recruitment

**No. of Questions: 80** **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

# IBPS Officers Prelims Model Paper - 2017

## Reasoning Ability

**Directions (1-5):** In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer

1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

**1. Statements:** $A \leq R \leq N = G \geq T > S$
**Conclusions:** I. $A < S$ II. $A = S$

**(2 - 3):**
**Statements:** $C > R \leq E = T$; $R < Y$; $U \geq E$

**2. Conclusions:** I. $C > Y$ II. $U \geq Y$

**3. Conclusions:** I. $U \geq R$ II. $T \leq U$

**(4-5):**
Statements: $P \geq R = B \leq S$; $C \leq B > Z$

**4.** Conclusions: I. $Z = P$ II. $S \leq Z$

**5.** Conclusions: I. $C < S$ II. $C = S$

**Directions (6 - 7):** These questions are based on the position of English alphabets.

**6.** Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?
1) LOJ 2) FID 3) RUP
4) ILN 5) CFA

**7.** Which of the following will be the next letter in the following letter series?
B C E H L ?
1) Q 2) P 3) O
4) Cannot be determined 5) None of these

**Directions (8 - 10):** Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.

**8.** Who lives on the topmost floor?
1) B 2) C 3) E 4) G
5) Cannot be determined

**9.** Who lives immediately above D's floor?
1) A 2) B 3) C 4) F 5) G

**10.** Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?
1) F 2) D 3) B 4) G 5) C

**Directions (11 - 15):** Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

**11.** Which watch is Suman's preference?
1) Titan 2) Fastrack 3) Samay
4) Cannot be determined 5) None of these

**12.** Which pen is Harsh's preference?
1) Lamy 2) Pointer 3) Lexi
4) Cannot be determined 5) None of these

**13.** Which watch is Harsh's preference?
1) Samay 2) Fastrack 3) Timex
4) Cannot be determined 5) None of these

**14.** Who's preference is Swift?
1) Harsh 2) Amit 3) Veena
4) Cannot be determined 5) None of these

**15.** Which watch is Veena's preference?
1) Samay 2) Fastrack 3) Titan
4) Cannot be determined 5) None of these

**Directions (16 - 18):** In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer

1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

**16. Statement:** Please send an official letter rather than semiofficial on this subject this time.
**Assumptions:**
I. The format and emphasis of different types of letters is different.
II. We can send different types of letters on the same subject.

**17. Statement:** Please check the availability of 2 tickets from Delhi to Lucknow.
**Assumptions:**
I. Person checking knows the desired mode of travel.
II. Person checking knows the details of the person travelling.

**18. Statement:** If you want to increase your writing speed, use 0.7 pen.
**Assumptions:**
I. There are different types of pens available.
II. The person being told understands what is 0.7 pen.

**Directions (19 - 20):** Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

**19.** On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011.
II. He will complete 4 years on February 29, 2012.

**20.** Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

**Directions (21 - 25):** Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

**21.** What is the position of V with respect to Q?
1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

**22.** Which of the following represents persons seated at two extreme ends of the line?
1) S, R 2) Q, S 3) R, P
4) X, Q 5) V, X

**23.** How many persons are seated between R and P?
1) One 2) Two 3) Three
4) Four 5) None

**24.** If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?
1) Q 2) T 3) R 4) S 5) W

**25.** Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?
1) P 2) Q 3) T 4) S 5) V

**Directions (26 - 30):** Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

**26.** Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?
1) O – Wednesday 2) N – Friday
3) M - Thursday 4) Q – Saturday
5) S - Tuesday

**27.** Which of the following represents the day on which N attended a Seminar?
1) Saturday 2) Sunday 3) Thursday
4) Tuesday
5) Other than those given as options

**28.** Who amongst the following attended Seminar in Seoul?
1) M 2) O 3) Either M or P 4) P
5) Cannot be determined

**29.** Which of the following combinations of Day-Person-City is definitely true?
1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

**30.** Which of the following statements is true as per the given arrangement?
1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Semirar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

**Key**

| | | | | |
|---|---|---|---|---|
| 1-3 | 7-1 | 13-2 | 19-3 | 25-1 |
| 2-3 | 8-4 | 14-1 | 20-1 | 26-3 |
| 3-1 | 9-3 | 15-3 | 21-5 | 27-1 |
| 4-3 | 10-5 | 16-5 | 22-2 | 28-4 |
| 5-2 | 11-3 | 17-1 | 23-3 | 29-5 |
| 6-4 | 12-2 | 18-5 | 24-4 | 30-2. |

( మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

# కుటుంబ పరిమితి మేరకు క్యాంటీన్‌లో సరకుల విక్రయాలు

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: జీఎస్టీ అమలులోకి వచ్చిన నేపథ్యంలో మిలటరీ క్యాంటీన్‌లో కుటుంబ పరిమితి మేరకు సరకుల విక్రయాలకు కేంద్రం అనుమతించిందని ఆంధ్రప్రదేశ్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నెప్పలి నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం స్థానిక మిలటరీ క్యాంటీన్ ఆవరణలో జరిగిన మాజీ సైనికుల సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. జీఎస్టీ ప్రభావంతో దేశవ్యాప్తంగా ఉన్న మిలటరీ క్యాంటీన్లలో సరకుల కుదింపు జరిగిందన్నారు. ఒక కుటుంబం అవసరానికి తగినట్లుగానే సరకులు విక్రయించాలని కేంద్రం నుంచి ఆదేశాలు అందిన విషయాన్ని మాజీ సైనికులు గమనించాలన్నారు. క్యాంటీన్ పరిధిలో మాజీ సైనికుల కార్డుల నమోదు ఆధారంగా కేటాయింపులు జరగడం వల్లే సమస్య వచ్చిందన్నారు. ఒంగోలు మిలటరీ క్యాంటీన్‌లో కేవలం 1250 కార్డులు మాత్రమే నమోదయ్యాయని, నమోదైన కార్డులకే సరకుల కేటాయింపులు జరిగిన విషయాన్ని వివరించారు. మిగిలిన మాజీ సైనికులు గుంటూరు, బాపట్ల తదితర ప్రాంతాల క్యాంటీన్ల కింద కార్డులు పొంది, నమోదు చేసుకున్నారని వివరించారు. సరకుల కేటాయింపులు పెరగడం కేంద్రంలో ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈసీహెచ్ఎస్ త్వరలో ఒంగోలుకు రానుందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం మిలటరీ క్యాంటీన్ ఆవరణలో జరుగుతుందని, ఇక్కడకు రాలేని ఇతర ప్రాంతాల మాజీ సైనికులంతా ఆయా మండలాల్లో జరిగే వేడుకల్లో పాల్గొనాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చుండూరి శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.వెంకటరెడ్డి, కార్యాలయం ఇన్‌ఛార్జిగా పి.ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. సమావేశంలో సంఘం నాయకులు ఎ.వెంకటేశ్వర్లు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ సైనికుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నాగేశ్వరరావు

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45: స్పెషల్ ఆరాధన శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు: అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, గాయత్రి).

**మధ్యాహ్నం**

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట 'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహ' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

**సాయంత్రం**

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

**రాత్రి**

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

## ఈటీవీ ప్లస్

**ఉదయం** 11:00 కిక్ రిపీట్

**మధ్యాహ్నం** 12:00జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 హంగామా రిపీట్

**సాయంత్రం**

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

**రాత్రి**

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

## ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
★ ఆయుష్ (ఉ. 9:30)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

## ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

## ఈటీవీ అభిరుచి

### కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, ఉ.7.00: వావ్ ఏమి రుచి – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, ఉ.9.30: మమ్మీస్ కిచెన్ – రాగి లడ్డులు, ఉ.9.45: ప్రముఖ గేయ రచయిత రఘు కుంచె తో "చట్‌పట్" – జామకాయ పచ్చడి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బ్రౌన్ రైస్ కిరాన్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – రాగి కుడుములు, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహాంత్, మ.12.30, రా.8.45: "కొ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ధనియ బర్ఫీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అరికెల పాయసం, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఓట్స్ పాయసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ట్రెస్ లిచి, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – మెంతి పులిహోర, మ.2.30: చోటా షెఫ్ – స్వీట్ పోహ, మ.3.15: ఈవారం – మిక్స్డ్ రవ్వ కిచిడి, సా.5.15: స్నాక్స్ – చిట్టి ఆవడలు.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

## ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

**ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

**ఉదయం:** 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

**ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: **తడాఖా**, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బాబు బంగారం.

**ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: **చూడాలని ఉంది**, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

**ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మేజర్ చంద్రకాంత్**, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: **పటాస్**.

**ఉదయం:** 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ ఫూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావొలిన్ సాకర్.



# వేరుసెనగలో ఎర్రగొంగళి పురుగు

ప్రస్తుతం జూన్, జులై మాసాల్లో విత్తిన వేరుసెనగను ఎర్రగొంగళి పురుగులు ఆశించాయి. ఇవి ఒక పొలం నుంచి మరో పొలంలోకి ప్రవేశించి ఆ ప్రాంతంలోని వేరుసెనగను నష్టపరుస్తాయి. రైతులు సామూహికంగా కొన్ని నివారణ చర్యలు చేపడితే ఎర్రగొంగళిని పూర్తిగా అరికట్టవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు.

**రెక్కల పురుగులు:** జూన్, జులై నెలల్లో పడే వర్షాలకు భూమిలోని కోశస్థదశ నుంచి బయటకు వస్తాయి. ఈ రెక్కల పురుగులు తెలుపుతో కూడిన లేత గోధుమ రంగులో ఉండి పైరెక్కల అంచున పసుపు చార కల్గి ఉంటాయి. తల్లి రెక్కల పురుగులు ఒక్కొక్కటి దాదాపు వెయ్యికి పైగా పసుపు పచ్చని/తెల్లని గుడ్లను గుంపులు గుంపులుగా వేరుసెనగ ఆకులపై, గడ్డి మొక్కల పైన, కరెంట్ స్తంభాలపైన అలాగే పరిసర ప్రాంతాల్లో ఎక్కడబడితే అక్కడ పెడతాయి.

**గొంగళి పురుగు దశ:** గొంగళి పురుగు 5 దశలలో పెరిగి పెద్దదవుతుంది. గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులు పొలంలోని వేరుసెనగ, కంది, అలసంద, జొన్న వంటి పంటలను ఆశించి వాటి పచ్చదనాన్ని గోకి తింటాయి. బాగా ఎదిగిన గొంగళి పురుగులు ఆకులను, ఈనెలను పూర్తిగా తినేసి కొమ్మలు, మొదళ్లు మాత్రమే మిగులుస్తాయి. గొంగళి పురుగు చివరి దశలో, భూమి లోపలికి వెళ్లి కోశస్థ దశలోకి ప్రవేశిస్తాయి. ఈ దశలో 6-8 నెలలుండి, తదుపరి సంవత్సరం మే, జూన్ నెలల్లో పడే వర్షాలకు రెక్కల పురుగులుగా బయటకు వస్తాయి. వీటిని సకాలంలో నివారించకపోతే పూర్తి పంటను నాశనం చేసి తీవ్ర నష్టాన్ని కల్గిస్తాయి.



### చేపట్టాల్సిన చర్యలు

★ వర్షం పడిన మరుసటి రోజు రాత్రి 7-10 గంటల మధ్య రైతులు సామూహిక మంటలు వేయడం ద్వారా లేదా దీపపు ఎరలను అమర్చడం ద్వారా రెక్కల పురుగులను నాశనం చేయవచ్చు.

★ గుడ్ల సముదాయాలను అప్పుడే గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులను నాశనం చేయాలి.

★ అలసంద లేదా ఆముదం ఎర పంటలను వేయడం వల్ల ఎర్రగొంగళి పురుగులు వేరుసెనగ కంటే వీటికే ఎక్కువ ఆకర్షింపబడతాయి.

★ గుడ్ల సముదాయం లేదా పిల్ల పురుగులను గమనించిన వెంటనే వేపనూనె 5 మి.లీ./లీటరు నీటికి లేదా 5 శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.

★ జిల్లేడు కొమ్మలను పొలంలో అక్కడక్కడా ఉంచడం వల్ల, పొలం చుట్టూ లోతు సాలు తీసి జిల్లేడు కొమ్మలను ఉంచడం ద్వారా పురుగులు ఆకర్షితమవుతాయి. తర్వాత పురుగులను ఏరి నాశనం చేయవచ్చు.

★ చిన్న గొంగళి పురుగులను గమనించినప్పుడు పిచికారి చేయడానికి నీటి సదుపాయం లేనట్లయితే, మిథైల్ పారాథియాన్ పొడి మందును ఎకరాకు 10 కిలోల చొప్పున చల్లాలి.

★ ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ. 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా పొలంలో పిచికారి చేయాలి.

**విషపు ఎరలు:** పురుగుల మీద ఒత్తుగా ఉన్న వెంట్రుకల వల్ల పురుగుల మందు పిచికారి చేసినప్పటికీ అంతగా ప్రభావం ఉండకపోవచ్చు. ఈ పరిస్థితిలో విషపు ఎరల ద్వారా ఈ పురుగులను నియంత్రించవచ్చు. వరి తవుడు 10 కిలోలు + బెల్లం ఒక కిలో + ఒక లీటరు క్వినాల్‌ఫాస్ తగినంత నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి ఎకరా పొలంలో అక్కడక్కడా చల్లి పురుగు ఉధృతిని తగ్గించవచ్చు.

– న్యూస్‌టుడే, కలికిరి గ్రామీణ (చిత్తూరు జిల్లా)

## పశువుల్లో మందగుది సమస్య

మందగుది(చిలక్కొట్టుడు) సమస్య వల్ల పశువులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటాయి. ఈ సమస్య ఉంటే వడి వడిగా నడవలేవు. శస్త్రచికిత్స ద్వారా ఈ సమస్య సరిచేయవచ్చు. ఈ సమస్యను తెలంగాణ ప్రాంతంలో దిల్ల, తిమ్మిరి, రాయలసీమలో చిలక్కొట్టుడు, కోస్తాలో మందగుది అని పిలుస్తుంటారు. మందగుది పశువులు పడుకొని లేచి నడిచినప్పుడు ఈ సమస్య బాగా కనబడుతుంది. నడిచేటప్పుడు కాళ్ల గిట్టలు నేలకు రాసుకొని అరిగిపోతాయి. పాడి పశువుల పాలదిగుబడి తగ్గిపోతుంది. కొంతమంది రైతులు మందగుది ఉన్న పశువులను హీనంగా చూస్తూ అమ్మి వేస్తుంటారు. ఈ సమస్య ఉన్న పశువును పడుకోబెట్టి ఆపరేషన్ చేసి తొడ కాలు భాగాన్ని శుభ్రపరిచి, కీలు భాగంలో గల లిగమెంట్‌ను గుర్తించి, శస్త్రచికిత్స ద్వారా కట్ చేయాలి. ఈ చికిత్స అయిన తరువాత అవసరం అనుకుంటే కట్టువేస్తారు. అవసరమైన మందులు వాడి నయం చేసుకోవచ్చు. శస్త్రచికిత్సను అనుభవం గల వైద్యునితో చేయించాలి. శస్త్రచికిత్స చేసిన పశువులు మామూలుగా నడవగలుగుతాయి.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరిజిల్లా)

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే

- మార్కాపురంలోని ఓ ఇంట్లో అనుమతి లేకుండా విక్రయానికి నిల్వ చేసిన రూ. 18 వేల విలువైన 'పారిస్, వీనస్' కంపెనీ సిగరెట్లను మొన్న ఫిబ్రవరిలో తూనికలు కొలతల శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.
- దర్శిలోని రెండు చిల్లర దుకాణాల్లో 'పారిస్' కంపెనీ సిగరెట్లను కూడా ఏప్రిల్ నెలలో అధికారులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. గత నెల 3న గిద్దలూరులోని ఓ కిరాణా దుకాణంలోను, నాలుగో తేదీన వై. పాలెంలోని పుల్లలచెరువు కూడలిలోని కిరాణా దుకాణంలోను ఇదే కంపెనీ సిగరెట్లను పట్టుకున్నారు.
- గత నెల 25న పెద్దారవీడు మండలం కుంటలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా మార్కాపురం నుంచి గుంటూరు వైపు వెళ్తున్న కారులో గుట్కా ప్యాకెట్లు కనిపించాయి. వీటిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.
- ఈ నెల 10న మార్కాపురంలోని రాజాజీవీధిలో గుట్కాలు విక్రయిస్తున్న దుకాణంపై పోలీసులు దాడి చేసి సరకును స్వాధీనం చేసుకున్నారు.




# పొగాకు ఉత్పత్తుల దందా... ఆపేదుండా..!

- జిల్లాలో అనుమతి లేని సిగరెట్లు.. గుట్కాలతో రూ.కోట్లలో అక్రమ వ్యాపారం
- కేసులు నమోదు చేస్తున్నా.. మూలాలకు వెళ్లని అధికారులు
- సిగరెట్లపై జీఎస్టీ నుంచి తప్పించుకునేందుకూ అడ్డదారులు

జిల్లాలో అనుమతి లేని సిగరెట్లు.. నిషేధిత గుట్కాల అమ్మకాలు అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. పశ్చిమ ప్రాంతంలోని యర్రగొండపాలెం, దర్శి, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల్లో ఈ దందా ఎక్కువగా సాగుతోంది. దేశీయంగా తయారయ్యే సిగరెట్ల ధరలు పన్నుల వల్ల భారమవడంతో విదేశాల నుంచి అక్రమ మార్గాల్లో తెచ్చి తక్కువ ధరకు విక్రయించే నాసిరకం సిగరెట్ల వినిమయం పెరుగుతోంది. పొగాకు ఉత్పత్తులన్నీ ప్రాణాంతకమైనవే కాగా, నాసిరకం సిగరెట్ల వల్ల తాగేవారి ఆరోగ్యానికి మరింత ముప్పు పొంచి ఉంది. జిల్లాలో నెలకు సుమారు రూ.15 కోట్ల మేర సిగరెట్ల అమ్మకాలు జరుగుతున్నాయి. జీఎస్టీ రాక ముందు 28 శాతం ఉన్న పన్నులపై కొత్తగా అయిదు శాతం సెస్సు విధించడంతో సిగరెట్ల ధరలు ప్యాకెట్ రూ. 10 -15 వరకూ పెరిగాయి. వీటి కంటే తక్కువ ధరకు దొరుకుతుండడంతో అనుమతి లేని కంపెనీల సిగరెట్లు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి.


మార్కాపురంలో గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు (పాతచిత్రం)

### తనిఖీలు చేస్తూనే ఉన్నాం

నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా అమ్మకాలు జరిగితే దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నాం. ప్యాకింగ్‌లపై తయారీ తేదీ, కంపెనీ పేరు, చిరునామా, ఎమ్మార్పీ వివరాలు తప్పనిసరిగా ఉండాలి. అనధికారికంగా వస్తున్న సిగరెట్లపై ఇటీవల పలు కేసులు నమోదు చేశాం. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తనిఖీలు చేస్తాం. – **కొండారెడ్డి, తూనికలు కొలతల ఇన్‌స్పెక్టర్, మార్కాపురం**

### బిల్లులు ఉంటేనే సిగరెట్లు అమ్మాలి

సిగరెట్లు అమ్మే ప్రతి రిటైలర్ మారిన ధరల ప్రకారం సరుకు కొనుగోలు చేసి బిల్లులు తీసుకోవాలి. ఎటువంటి పన్నులు కట్టకుండా.. ప్రభుత్వ అనుమతి లేకుండా మార్కెట్లోకి వచ్చే సిగరెట్లపై సమాచారమిస్తే తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేస్తాం. – కృష్ణమూర్తి, సీటీవో, మార్కాపురం

### అక్రమ మార్గాల్లో దిగుమతి

మయన్మార్, చైనా, బంగ్లాదేశ్, ఇండోనేషియా, పాకిస్తాన్‌ల నుంచి విదేశీ సిగరెట్లు అక్రమ మార్గాల్లో మన దేశంలోకి ప్రవేశిస్తున్నాయి. పారిస్, వీనస్, విల్, మోండ్ తదితర పేర్లతో వస్తున్నాయి. చెన్నై, విశాఖపట్నం, గుంటూరు తదితర ప్రాంతాల నుంచి మార్కాపురం, వై. పాలెం, కనిగిరి, గిద్దలూరు తదితర ప్రాంతాలకు దిగుమతి అవుతున్నాయి. వీటిని చలామణీ చేసేవారు రూ. లక్షలు గడిస్తుండగా, ప్రభుత్వానికి సుంకం, పన్నుల రూపంలో రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. అన్నిటికీ మించి వినియోగదారులకు పెను ముప్పు పొంచి ఉంది. జీఎస్టీ అనంతరం వచ్చిన ధర తేడా వల్ల బ్రాండెడ్ సిగరెట్ల విషయంలో కూడా కొందరు వ్యాపారులు అక్రమ మార్గాలను అనుసరిస్తున్నారు. ఉదాహరణకు ఒక రకం సిగరెట్ ప్యాకెట్ జీఎస్టీ అనంతరం డీలరు వద్ద కొనాలంటే రూ. 142 చొప్పున చెల్లించాలి. దీన్నే రిటైల్ వ్యాపారికి రూ. 144కి ఇస్తారు. బిల్లు లేకుండా అనధికారికంగా తెచ్చుకుంటే అదే ప్యాకెట్ రూ. 132కే వస్తుంది. రిటైలర్‌కు రూ. 144కే విక్రయిస్తుంటారు. ఫలితంగా ప్యాకెట్‌పై రూ. 12 మిగులుతుంది. ఈ నేపథ్యంలోనే అక్రమ రవాణా అధికమవుతోంది. అధికారిక డీలర్ల దగ్గర ఒకటీ అరా కొని ఆ బిల్లుల మాటున అక్రమంగా అదనపు స్టాకు తెచ్చుకుంటున్నారు. మాచర్ల, నర్సరావుపేట, వినుకొండ తదితర ప్రాంతాల నుంచి ఎవరికీ అనుమానం రాకుండా ఆర్టీసీ బస్సుల్లో రవాణా చేస్తున్నారు.



యర్రగొండపాలెంలో బ్రహ్మంగారి ఆర్చి సమీపంలోని ఓ వ్యాపారి అనుమతి లేని సిగరెట్ల విక్రయంతో రూ.లక్షల్లో వ్యాపారం చేస్తున్నాడు. ఏపీజీబీ ఎదురు వీధిలోని ఓ ఇంట్లో నిల్వ చేసి కావాల్సిన వారికి రహస్యంగా విక్రయిస్తున్నాడు. యర్రగొండపాలెంలోనే కొలుకుల రోడ్డులోని ఓ దుకాణదారుడు ఆహార దినుసుల వ్యాపారం ముసుగులో గుట్కాల అక్రమ వ్యాపారం సాగిస్తున్నాడు.

### గుట్కాలకు పడని అడ్డుకట్ట




గుట్కా అమ్మకాలను 2012లోనే ప్రభుత్వం నిషేధించింది. ప్రాణాంతకమైన క్యాన్సర్ కారక రసాయనాలు, సిగరెట్ల తయారీలో పనికి రాకుండా వృథాగా పోయే పొగాకు పొడిని మాగబెట్టి, సువాసన వచ్చేందుకు మందులు కలిపి వీటిని తయారు చేస్తారు. అనుమతి లేని అమ్మకాలు కావడంతో అయిదు రెట్లు అధిక ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి సరిహద్దులు దాటి యథేచ్ఛగా ఇవి మన రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్నాయి. జిల్లాలో రోజుకు రూ.కోటి వరకు అమ్మకాలు సాగుతున్నాయి. సరిహద్దుల్లోని చెక్‌పోస్టుల్లో భారీగా ముడుపులు ఇచ్చి తనిఖీలకు చిక్కకుండా రవాణా చేస్తున్నారు. తనిఖీల సమయంలో అక్కడక్కడా గుట్కాలు పట్టుబడుతున్నా.. వాటి మూలాలపై అధికారులు దర్యాప్తు చేయడంలేదు. ఆహార తనిఖీ అధికారులు, తూనికలు కొలతల శాఖ అధికారులు తూతూమంత్రంగా పర్యవేక్షణ, తనిఖీలు చేస్తుండడం అక్రమ వ్యాపారానికి ఊతమిస్తోంది. ఇక మామూళ్ల ఆరోపణలు సరేసరి.

# రిమ్స్ వైద్య కళాశాలకు త్వరలో ఎంసీఐ గుర్తింపు

- జిల్లా వైద్యశాలగా మార్కాపురం ఏరియా ఆసుపత్రి
- రిమ్స్‌లో కొత్త సీటీస్కాన్‌కు టెండర్లు
- ప్రభుత్వ సర్వీసులోకి కాంట్రాక్టు వైద్యులు
- వైద్యశాఖమంత్రి కామినేని వెల్లడి

**ఒంగోలు నగరం, న్యూస్‌టుడే:** ఒంగోలు రిమ్స్ వైద్య కళాశాల మొదటి బ్యాచ్ విద్యార్థులకు అవసరమైన ఎంసీఐ గుర్తింపు త్వరలోనే వస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఒంగోలుకు వచ్చిన ఆయన- స్థానిక వెంకట రమణ ఆసుపత్రిలో మీడియాతో మాట్లాడారు. ఎంసీఐ గుర్తింపు విషయమై ఇటీవల ఎంసీఐ ఛైర్మన్‌తో మాట్లాడినట్లు పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మూడు రిమ్స్‌లను సెమీ అటానమస్ కింద చేర్చాయని, దాని వల్ల సిబ్బంది విషయంలో కొన్ని సమస్యలు తలెత్తాయన్నారు. త్వరలోనే వాటిని ప్రభుత్వ పరిధిలోకి తీసుకుంటామన్నారు. సెమీ అటానమస్ కింద ఒప్పంద పద్ధతిలో నియమితులైన వైద్యులను ప్రభుత్వ అధీనంలోకి తీసుకుంటామన్నారు. గతంలో ఇదే విధంగా కాకినాడ రంగరాయ, విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాలలను ప్రభుత్వ పరిధిలోకి తీసుకున్నట్లు గుర్తు చేశారు. ఒంగోలులోని మాతాశిశువైద్యశాలలో వైద్యుల కొరత గురించి వైద్య విధాన పరిషత్తు సమన్వయకర్త డాక్టర్ ఉషాబాల మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా- మంత్రి స్పందిస్తూ ఒకే కేంద్రంలో రెండు మెటర్నిటీ ఆసుపత్రుల నిర్వహణకు పాలనాపరమైన ఇబ్బందులు వస్తాయన్నారు. మాతా శిశు వైద్యశాలను రిమ్స్‌లో విలీనం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయమై ఈ నెల 16న విజయవాడలో జరిగే సమావేశంలో చర్చిస్తామని పేర్కొన్నారు.

### టెండర్లు సైతం పిలిచాం

ఒంగోలు రిమ్స్‌కు ఒకప్పుడు సుమారు 700 ఓపీలు ఉండేవని, ఇప్పుడు ఆ సంఖ్య 1800కు చేరిందని మంత్రి అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక రిమ్స్‌ను అభివృద్ధి చేసిందన్నారు. త్వరలో కొత్త సీటీస్కాన్ ఏర్పాటు చేస్తామన్నారు. టెండర్లు సైతం పిలిచినట్లు వెల్లడించారు. వైద్య సేవల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిణి నియమించామన్నారు. రిమ్స్‌లో మత్తు డాక్టర్ల కొరతను ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు ఎం.వెంకయ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా- రాష్ట్ర వ్యాప్తంగా 198 పోస్టుల నియామకం చేపట్టామని, త్వరలోనే సమస్య తీరుతుందన్నారు.

### ఏడాదిన్నరలో ఉత్తర్వులు

మార్కాపురంలో ఉన్న ఏరియా ఆసుప్రతిని జిల్లా ఆసుపత్రిగా స్థాయి పెంచాలని నిర్ణయించినట్లు మంత్రి కామినేని తెలిపారు. ప్రస్తుతం వంద పడకలుగా ఉన్న ఆసుపత్రి 300 పడకలకు పెరుగుతుందన్నారు. ఏడాదిన్నరలో ఉత్తర్వులు ఇస్తామన్నారు. జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్య తీవ్రంగా ఉందని, ఆయా ప్రాంతాల్లో రక్షిత నీరు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ విషయమై త్వరలో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహిస్తామన్నారు.


ఆకవీడు చెరువులకు ఏర్పాటు చేస్తున్న కాలువ


కట్ట తెగిపోవడంతో దిగువకు ప్రవహిస్తున్న నీరు

# కాలువ తవ్వుతుండగానే తెగిన కట్ట

- వృథాగా పోతున్న నీరు

**ఆకవీడు (రాచర్ల) న్యూస్‌టుడే :** గుండ్లబ్రహ్మేశ్వర జలాశయం వద్ద రైతుల కోరిక మేరకు కాలువ తవ్వుతుండగానే కట్ట తెగిపోయింది. ఆకవీడు ఎరుగుడుదిన్నెచెరువు, దొడ్డేటిచెరువు, అచ్చంపేట ఇప్పర్లపల్లివాని కుంటకు నీరు చేరేలా గుండ్లకమ్మ మధ్యలో కట్ట అడ్డంవేసి యంత్రాలతో శనివారం కాలువ పనులు ప్రారంభించారు. రెండు ఇటాచీ యంత్రాలు పనులు చేస్తుండగా ఆదివారం సాయంత్రం చెరువు కాల్వకు నీరు ఎక్కుతోంది. నీటి వత్తిడికి వాగులోని ఇసుక, రాళ్లతో ఏర్పాటు చేసిన కట్ట తెగిపోయింది. దీంతో జలాశయ అధికారులు, ఆకవీడు సర్పంచి రామలక్ష్మమ్మ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఎర్ర పిచ్చయ్య, మల్లికార్జున, గ్రామ రైతులు కలిసి చేసిన కష్టం ఫలితం లేకుండా పోయింది. కాలువ నీటి ఒత్తిడికి ఒక్కసారిగా తెగడంతో నీరంతా దిగువకు ప్రవహిస్తోంది. దీంతో రెండు రోజులుగా అక్కడే ఉండి పనిచేసిన రైతులు నిరాశతో వెనుదిరిగారు.



గోశాలలో సేద తీరుతున్న ఆవులు, దూడలు

# రండి... గోవులను పెంచుదాం!

గ్రాసం లేక పోషణ భారమై... కనీసం దాహార్తి తీర్చలేని పరిస్థితుల్లో చాలా మంది తమ పశు సంపదను సంతల్లో విక్రయిస్తున్న సంఘటనలు తెలిసిందే. ప్రధానంగా పశ్చిమ ప్రకాశంలో పరిస్థితి దారుణం. ఏళ్లుగా కరవు పరిస్థితులు నెలకొని చాలామంది పోషకులు తమ గోసంపదతో వలస వెళ్లిన ఉదంతాలు అనేకం. ఇటువంటి ప్రాంతంలో ఆవుల సంరక్షణకు శ్రీకారం చుట్టి... గత పద్దెనిమిదేళ్లుగా విశేష సేవలందిస్తోంది పొదిలిలోని శ్రీకృష్ణ గోసంరక్షణ సేవా సంఘం. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా... అతివృష్టి, అనావృష్టి తదితర పరిస్థితుల్లోనూ దాతలు, రైతుల సహకారంతో గోవులను సాకుతున్నారు. వాటి సంపదను వృద్ధి చేస్తూ... ఆసక్తిగల పోషకులకు దూడలను ఉచితంగా అందజేస్తున్నారు. ప్రతి రైతు ఇంట్లో గోవు ఉండాలన్నది తమ లక్ష్యమని సంఘం సభ్యులు చెబుతున్నారు.

- గో సంరక్షణకు పొదిలిలో ప్రత్యేక కృషి
- కృష్ణాష్టమి వేడుకలకు గోశాలలో ఏర్పాట్లు

న్యూస్‌టుడే - పొదిలి

పొదిలిలోని ఎస్వీకేపీ డిగ్రీ కళాశాల సమీపంలోని పృథులగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి చెందిన మూడున్నర ఎకరాల స్థలంలో శ్రీకృష్ణ గో సంరక్షణ కేంద్రం నడుస్తోంది. 1999లో అయిదు ఆవులతో శుద్ధ చైతన్యానంద స్వామీజీ చేతుల మీదుగా దీనిని ప్రారంభించారు. గోసంపద దినదినాభివృద్ధి చెందుతూ ఆవులు, దూడల సంఖ్య వందకు మించింది. వీటిలో యాభై వరకు రైతులకు ఉచితంగా అందజేశారు. ప్రస్తుతం సుమారు యాభై ఆవులు గోశాలలో ఉన్నాయి. రైతులు, దాతల సహకారంతో వీటిని సాకుతున్నారు. రైతులు ఏడాదికి 40 ట్రక్కుల గడ్డిని ఉచితంగా అందజేస్తున్నారు. గో సంరక్షణ పేరిట దుకాణాల్లో పెట్టిన హుండీల ద్వారా కొంత, గో దత్తత కింద విరాళాల రూపంలో మరికొంత నగదు సమకూరుతోంది. ఈ మొత్తంతో చిరుధాన్యాలు, తవుడు, కొబ్బరిపిట్టు, బెల్లం తదితరాలు సమకూరుస్తున్నారు. ఆవుల కోసం ప్రత్యేకంగా రెండు షెడ్లను ఏర్పాటుచేసి దోమ తెరలను అమర్చారు. గోశాల ప్రాంగణంలో ఉసిరి, కానుగ, కొబ్బరిచెట్లను పెంచుతున్నారు. గోవుల సంరక్షణకు ప్రత్యేకంగా ఇద్దరు మనుషలను నియమించారు. ఇక్కడి వాతావరణ ఆహ్లాదకరంగా ఉండడంతో పట్టణానికి చెందిన పలువురు... సాయంత్రం వేళ సేద తీరేందుకు ఇక్కడకు వస్తుంటారు.

### పోషకులకు ప్రత్యేకంగా...

గోవుల పోషణకు ఆర్థికసాయం చేసే వారికి ప్రత్యేకంగా పేర్లు పెట్టారు. గోశాలకు రూ.25,116 అందజేసిన వారిని మహారాజ పోషకులుగా, రూ.10,116 అందజేసిన వారిని గో గ్రాస రాజపోషకులు, రూ.5116 చెల్లించిన వారిని గోగ్రాస పోషకులుగా నామకరణం చేశారు. వారి దంపతుల చిత్రాలను గోశాలలో ఏర్పాటుచేస్తున్నారు. ఈ నిధులను ఖర్చు చేయకుండా బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తారు. వచ్చే వడ్డీని గోసంరక్షణకు ఉపయోగిస్తున్నారు. పోషకులను ఏటా కృష్ణాష్టమి రోజున సత్కరిస్తారు. ఈ నెల 15న గోశాలలో ఈ వేడుక నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### రైతులకు ఉచితంగా ఇస్తాం...



ఆసక్తి గల రైతులకు ఉచితంగా గోవులను అందజేస్తాం. వారు తప్పనిసరిగా వాటిని పెంచాల్సి ఉంటుంది. గోవు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శుభాలకు సూచికం. వాటి విసర్జకాలు కూడా ఆరోగ్యాన్ని పెంచేవే. ఆవును పూజిస్తే సమస్త దేవతలను కొలిచినట్లే. మా సంఘం తరఫున ఏటా పది గోవులను రైతులకు ఉచితంగా అందజేస్తున్నాం. ప్రతి రైతు ఇంట్లో ఆవు ఉండాలన్నది మా కోరిక. **- అప్పల వెంకట సత్యనారాయణ, గో సంరక్షణ సేవా సంఘం అధ్యక్షులు**



శ్రీకృష్ణుని విగ్రహం



పురుషుల విభాగం విజేత జనార్దన్‌రెడ్డికి, మహిళల విజేత రాజ్యలక్ష్మికి బహుమతులు అందజేస్తున్న దృశ్యం

## క్యారమ్స్ విజేతలు జనార్దన్‌రెడ్డి, రాజ్యలక్ష్మి

**ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే:** ఒంగోలు హైదరీ క్లబ్‌లో గత మూడు రోజులుగా జరిగిన డాక్టర్ ఎన్.టి. రామారావు స్మారక 46వ రాష్ట్ర స్థాయి అంతర జిల్లాల క్యారమ్స్ టోర్నీ పురుషుల విభాగంలో విశాఖకు చెందిన సి.హెచ్.జనార్దన్‌రెడ్డి, గుంటూరుకు చెందిన ఎన్.రాజ్యలక్ష్మి విజేతలుగా నిలిచారు. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో జనార్దన్‌రెడ్డి తన ప్రత్యర్థి వై.ఎస్.డి. రమేష్‌పై 25-6, 25-0 పాయింట్లతో అలవోకగా గెలుపొందారు. మహిళల విభాగంలో రాజ్యలక్ష్మి ఫైనల్ మ్యాచ్‌లో విశాఖకు చెందిన భవానిపై 20-14, 18-15 పాయింట్ల తేడాతో విజయం సాధించారు. పురుషుల విభాగంలో జి.జి.విజయానంద్, మహిళల విభాగంలో హసనా సమీరా(విశాఖపట్టణం) తృతీయ స్థానంలో నిలిచారు. పురుషుల వెటరన్స్‌లో ఎస్.ఎం.సిరాజ్(విశాఖ), మహిళల వెటరన్స్‌లో బి.విజయకుమారి(కృష్ణా) విజేతలుగా నిలిచారు. విజేతలకు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ అధికారి ఛాంద్‌బాషా మీనన్, రిమ్స్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కె.సీతారామయ్య చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

## పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలి

**ఒంగోలు నగరం:** ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన ఆపస్ కార్యవర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. త్వరలో మరో పీఆర్సీ వేయాల్సిన సమయం ఆసన్నమవుతున్నా.. పాత బకాయిలు ఇంత వరకూ చెల్లించలేదన్నారు. రాష్ట్ర కోశాధికారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నవంబరు 11, 12 తేదీల్లో గుంటూరులో జరిగే ఆపస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఉపాధ్యాయులు జాతీయవాద భావన కలిగి.. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలకు ఉత్తర్వులు ఇచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. దాంతో వివిధ పోస్టుల భర్తీ జరగడం లేదన్నారు. సమావేశంలో దిలీప్‌చక్రవర్తి, శర్మ, శేషారావు, భాస్కరమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సరాసరి వర్షపాతం 0.8 మి.మీ

**ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే:** జిల్లాలో సరాసరి 0.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమైంది. ఒంగోలులో ఉదయం తేలికపాటి జల్లులు పడ్డాయి. వాతావరణం చలిగా ఉంది. అక్కడక్కడ జల్లులు పడ్డాయి. లింగసముద్రం 22.2 మి.మీ., కురిచేడు 9.8, త్రిపురాంతకం 6, సంతమాగులూరు 3.8, కందుకూరు 1.4 మి.మీ. వర్షపాతం నమోదైంది.




జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీ నృసింహస్వామి దేవాలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు జరగనున్నాయి. భరణి నక్షత్రం సప్తమి తిథి. ఉదయం ఆరు గంటలకు అభిషేకం, మధ్యాహ్నం, 1.00 నుంచి 1.30 గంటల వరకు పంచహారతి ఇస్తారు. 1.30 నుంచి 2.00 వరకు స్వల్ప విరామం ఉంటుంది. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ఆలయశుద్ధికి దర్శనాలు నిలిపి వేస్తారు. రాత్రి 7.00 నుంచి 7.45 గంటలకు ప్రదోష కాలార్చన అనంతరం ఆలయ తలుపులు మూసి వేస్తారు. నిత్యాన్నదాన పథకం ద్వారా 50 మంది భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు వేద పండితులు వంగల హరిశంకరావధాని తెలిపారు. షిర్డీ సాయిబాబా మందిరంలో అన్నదానం చేస్తారు.

**- న్యూస్‌టుడే, శింగరకొండ(అద్దంకి)**

## అందరూ సోదర భావంతో మెలగాలి

**ఒంగోలు సమతానగర్, న్యూస్‌టుడే:** భిన్నత్వంలో ఏకత్వమైన భారతావనిలో అందరూ సోదరభావంతో మెలగాలని జెమియాతుల్లా ఉలామా జిల్లా అధ్యక్షుడు మౌలానా సయ్యద్ రఫీ ఖాస్మీ అన్నారు. మత విశ్వాసులు మానవులు శాంతియుత జీవనం సాగించడానికి ఉపయోగపడాలని కోరుతూ ముస్లిం సోదరులు ఆదివారం భారీ ప్రదర్శన నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్న ఈ ప్రదర్శన- జెమియాతుల్లా ఉలామా కార్యాలయం నుంచి కర్నూలు రోడ్డు ఫైఓవర్, బస్టాండ్, అద్దంకి బస్టాండ్, మసీదు మీదుగా కలెక్టరేట్ వరకూ సాగింది. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అబ్దుల్ రహీం, కార్యదర్శి సఫీజ్ అహ్మద్ సరీఫ్, సంయుక్త కార్యదర్శి హఫీజ్ సయ్యద్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.




నగరంలో ప్రదర్శనగా వెళుతున్న ముస్లిం సోదరులు